## వీర హనుమాన్ విజయయాత్ర విజయవంతం చేయండి

-మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ పిలుపు

**షాద్‌నగర్, మే 19, ప్రభాతవార్త:**
వీరహనుమాన్ విజయయాత్రను విజయవంతం చేయాలని పాలమూరు ఎంపి డికె అరుణ పిలుపునిచ్చారు. ఎంపి డికె అరుణ చేతులమీదుగా వీరహనుమాన్ విజయయాత్ర పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. షాద్‌నగర్ విశ్వహిందూపరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ప్రతిసంవత్సరం నిర్వహించే వీరహనుమాన్ విజయయాత్రను ఈనెల 22న సాయంత్రం 4గంటలకు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఎంపి డికె అరుణ మాట్లాడుతూ షాద్‌నగర్ బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీరహనుమాన్ విజయయాత్రలో ప్రతి హిందువు కుటుంబసమేతంగా పాల్గొనాలని, హనుమాన్ జన్మోత్సవాన్ని హిందువులందరు లంకాదహనంలో హనుమంతుడి శక్తిసామర్థ్యాలకు నిదర్శనంగా వీరహనుమాన్ విజయయాత్రను జరుపుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్థన్‌రెడ్డి, యువనాయకుడు చెట్ల వెంకటేష్, మాజీ జడ్పిటిసి సుధాకర్‌రావు పాల్గొన్నారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

-మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్

**మేడ్చల్, మే 19, ప్రభాతవార్త:**
దేశం కోసం మనం సైతం అనే నినాదంతో దేశ రక్షణలో ప్రాణాలు సైతం త్యాగం చేసిన సైనికులకు వారి కుటుంబాలకు అండగా మీవెంట మేము ఉన్నామని చెబుతూ నేడు మేడ్చల్‌లో చేపడుతున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్ కోరారు. పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం నుండి నేటి సాయంత్రం 4.30గంటలకు యాత్రను ప్రారంభించి లైబ్రరీ, ఇందిరానగర్ కాలనీ వద్ద నుండి రైల్వే స్టేషన్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం మీదుగా వివేకానంద విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. పార్టీలకతీతంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిద సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆధ్యాత్మికతతోనే గ్రామాల్లో ఐక్యత

-మహబూబ్‌నగర్ ఎంపి డికె అరుణ



పూజలు చేస్తున్న ఎంపి డికె అరుణ

**షాద్‌నగర్, మే 19, ప్రభాతవార్త:**
ఆధ్యాత్మిక తత్వంతోనే గ్రామాల్లో ఐక్యత వెల్లివిరుస్తుందని, స్నేహభావం పెంపొందుతుందని పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెలిజర్ల గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, శివాలయం పునర్నిర్మాణం వేడుకలకు ఆమె హాజరయ్యారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు డీకే అరుణతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్థన్ రెడ్డి, అందె బాబయ్య, మాజీ జడ్పీటీసీ మచ్చ సుధాకర్ రావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు హరి భూషణ్, వంశీకృష్ణ, మల్చలం మురళీ, చెట్ల వెంకటేష్, మోహన్‌సింగ్, శ్యాంసుందర్ రెడ్డి, కుదుముల బాలరాజ్, ఇస్నాతి శ్రీనివాస్, గిరిజన నాయకుడు లష్కర్ నాయక్, రంగయ్య గౌడ్, ఎదిర రాజు, బోయ అశోక్, మిద్దె గణేష్, మహేష్, అనిల్‌కుమార్ గౌడ్, రాజు నాయక్, కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ గ్రామంలో శివాలయాన్ని పునర్నిర్మించుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా వెలిజర్ల గ్రామంలో బీజేపీకి మంచి మెజార్టీ లభించిందని ఈ సందర్భంగా డీకే అరుణ గుర్తు చేశారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మే 19, ప్రభాతవార్త:**
ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజా సమస్యలపై వచ్చిన అర్జీల ు కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజావాణిలో 119 దరఖాస్తులు రాగా రెవి న్యూ సమస్యలతోపాటు హౌసింగ్, డిపిఓ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డు, పశు సంవర్ధక, డిఆర్‌డిఓ, పోలీస్‌శాఖలకు చెందిన అర్జీలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఐటిఐ కళాశాలను సందర్శించిన ఎంపి



ఐటిఐ కళాశాలను సందర్శించి పరిశీలిస్తున్న ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి

**వికారాబాద్, మే 19, ప్రభాతవార్త:**
యూనియన్ స్కిల్ డెవలప్మెంట్ మినిస్టర్ జయంత్ చౌదరి ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాల ను చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం సందర్శించి పరిశీలించారు. విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించేలా ఐటిఐ కళాశాల పనిచేయాలని అన్నారు. ఉద్యోగ భద్రతే లక్ష్యంగా విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని, ఐటిఐ కళాశాల కేంద్రంలో వసతుల కొరకు తన వంతు సహకారం అందిస్తానని కొండ విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి,డీఆర్‌యూసీసీ మెంబెర్ నరోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష, బీజేవైఎం ఆఫీస్ సెక్రెటరీ వెంకట్, బీజేపీ సీనియర్ నాయకులు గదిగే శివ రాజు, సుధాకర్ ఆచారి ,రాఘవేందర్, శ్రీనివాస్, విజయ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల విలువైన ప్రభుత్వ భూమిపై కబ్జాదారుల కన్ను

-అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసిన రెవిన్యూ అధికారులు



అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన దృశ్యం

**శంషాబాద్, మే 19, ప్రభాతవార్త:**
శంషాబాద్ పట్టణంలోని విలువైన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి కొంతమంది కబ్జాకోరులు రాత్రికిరాత్రి అక్రమనిర్మాణాలు చేపట్టారు. కొంతమంది స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు వీరికి అండగా ఉండడంతో కోట్లరూపాయల విలువచేసేస్థలాన్ని కబ్జాచేయడానికి పునాదులునిర్మించారు. శంషాబాద్ పట్టణంలోని 318 సర్వే నంబర్‌లో దాదాపు రెండువేలగజాల ప్రభుత్వభూమి ఉన్నది. రూ.80వేల నుండి లక్షరూపాయల వరకు చదరపుగజం ధర పలుకుతున్న ఆస్థలాన్ని అబ్జర్వ్ చేయడానికి కొంతమంది దుండగులు కార్మికసంఘం పేరుతో కులసంఘాల పేరుతో కబ్జాకుదిగారు. శని, ఆదివారం రెండురోజులు సెలవుదినం కావడంతో హుటాహుటిన పునాదులు తీసి గ్రానైట్ రాళ్లతో నిర్మాణం చేపట్టారు. ఓవైపు రెవిన్యూ అధికారులు అక్కడ ఇందిరమ్మ మోడల్‌హౌస్ నిర్మాణం చేపడుతుండగానే దానిపక్కనే ఆక్రమనిర్మాణం మొదలుపెట్టారు.విషయం తెలుసుకున్న స్థానిక నాయకుడు ఏడుమామిళ్ల అంజయ్య శంషాబాద్ తహసీల్దార్ రవీందర్‌దత్‌కు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు వెంటనే ప్రభుత్వ భూమిని కబ్జాచేసి నిర్మిస్తున్న అక్రమనిర్మాణాన్ని సోమవారం కూల్చివేశారు.

## టిమ్స్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్
-అల్వాల్‌లో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులపై అధికారులతో సమీక్ష
-ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలన్న కలెక్టర్



టిమ్స్ భవననిర్మాణ పనులపై సమీక్షించిన జిల్లాకలెక్టర్ గౌతమ్, పాల్గొన్న డిఎంఅండ్‌హెచ్‌ఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 19, ప్రభాతవార్త:**
అల్వాల్‌లో నిర్మిస్తున్న టిమ్స్ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను జాప్యం చేయకుండా నిర్ణీత గడువులోపే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్స్‌ను మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ -మల్కాజ్‌గిరి జిల్లాపరిధిలోని అల్వాల్‌లో నిర్మిస్తున్న తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(టిమ్స్) సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను కలెక్టర్ సందర్శించి పనులను పరిశీలించి సంబంధిత అధికారులతో, కాంట్రాక్టర్స్‌తో నిర్మాణ పనుల పురోగతిపై వేగవంతం కోసం సమీక్షించారు. ఆసుపత్రి పనుల పురోగతిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సంబంధిత కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. 90శాతం పనులు పూర్తి అయినట్లు, మరో రెండు నెలల్లో మిగిలిన నిర్మాణపనులు పూర్తికానున్నట్లు తెలిపారు. కొన్నిచోట్ల రీడిజైన్ వల్ల కొంత అదనపు నిధులు అవసరం అవుతాయని కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ టిమ్స్ ఆసుపత్రి భవన నిర్మాణం విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకరావాలని అన్నారు. గడువులోపే నిర్మాణపనులు పూర్తిచేయటానికి అధికారులు, కాంట్రాక్టర్ ప్రత్యేకశ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. చట్టబద్ధమైన ఆమోదాలు అటవీ, ఎఎఐ, పర్యావరణ అనుమతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు నిర్మాణానికి ఎన్‌ఓసి జారీ, నిర్మాణం కోసం విద్యుత్, నీటికనెక్షన్స్ పొందబడిందని, కాలుష్య నియంత్రణ బోర్డ్ స్థాపనకు సమ్మతిని జారీ చేసిందని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అదేవిధంగా ఈ ఆసుపత్రిలో టీచింగ్ ఆసుపత్రి, నర్సింగ్‌కాలేజీలుకూడా నిర్మించటం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో ఫర్నిచర్ ఏ విధంగా అందిస్తారని కలెక్టర్ అడుగగా అధునాతన పరికరాలైన మెడికల్ ఎక్విప్‌మెంట్స్, ఆపరేషన్ థియేటర్లు నిర్మించేందుకు అగ్రిమెంట్‌లో ఒప్పందం జరిగినవిధంగా ఏర్పాటుచేస్తామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కొన్ని అంశాలకు అవసరమైన డిఎంఎ అనుమతుల విషయంలో సంబంధిత అధికారులతో మాట్లాడతానని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎప్పటికి ఈపనులు పూర్తిచేసి అప్పగిస్తారని అడుగగా డిసెంబర్ 2025నాటికి పూర్తిచేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఈఈ వనజ, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమా గౌరి, అల్వాల్ తహసీల్దార్ రాములు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇరవై ఏళ్ల కిందట ఇళ్ల పట్టాలు ఇచ్చారు..పొజిషన్ మరిచారు..

-ఇళ్ల పట్టాలు ఉన్న పేదలకు వెంటనే పొజిషన్ అప్పగించాలి
-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్
-మేడ్చల్ కలెక్టరేట్ వద్ద జరిగిన బాధితుల ధర్నా



ధర్నాలో పాల్గొని డిమాండ్ చేసిన ఎంపి ఆర్.కృష్ణయ్య, తదితరుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 19, ప్రభాతవార్త:**
జిల్లా పరిధిలోని కాచవాని సింగారం గ్రామంలో ఇరవై ఏళ్ల కిందట పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చారని, పొజిషన్ చూపలేదని, ఏళ్లు గడుస్తున్నా, ప్రభుత్వాలు మారుతున్నా పట్టాలు ఉన్నా, వారు భూమిని స్వాధీనం చేసుకోలేక నిరాశలో ఉన్నారని,అధికారులు పొజిషన్ చూపటంలేదని వెంటనే ప్రభుత్వంస్పందించి పేదలకు పట్టాలున్న వారికి ఇళ్లస్థలాలు పొజిషన్ చూపాలని బిసి సంక్షేమ సంఘం జాతీయఅధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ప్రభుత్వభూములు పేదప్రజలకు ఇళ్లస్థలాలు, ప్రభుత్వకార్యాలయాలు, విద్యాలయాలు, సంక్షేమహాస్టల్స్ నిర్మించేందుకు అనువుగా ఉన్న ప్రభుత్వభూములను కార్పొరేట్ రంగాలవారికి కేటాయించటం దారుణమని ఆయన విమర్శించారు. సోమవారం మధ్యాహ్నం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఘట్‌కేసర్ మండలం కాచవానిసింగారంగ్రామంలో గత ఇరవైఏళ్లకిందట ఇళ్లపట్టాలుపొందినా, అధికారులు పొజిషన్ చూపలేదని దీన్ని నిరసిస్తూ బాధితులు, గుడిసెవాసులు, కార్మికులు ధర్నాచేసి ఆందోళన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పాల్గొన్న బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపి ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఇరవై ఏళ్ల కిందట పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని బిసినాయకులు పోరాటాలు చేయటంతో ఇళ్లపట్టాలు నాడు ప్రభుత్వం పేదలకు ఇచ్చినట్లు, అయితే భూసమస్య వల్ల జాప్యం జరిగి పొజిషన్ చూపలేదని అయితే ఆభూసమస్య కూడా పరిష్కారం అయిందని ఇకనైనా వెంటనే ఇళ్ల పట్టాలు ఉన్నవారికి పొజిషన్ చూపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల ఉన్న ఇళ్ల పట్టాల సమస్యకు ఇకనైనా అధికారులు స్పందించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనకుదిగుతామని ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నగరంలోనూ లక్షలాదిమంది ఇళ్లస్థలాలు,ఇళ్లులేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రప్రభుత్వం పక్కనే ఉన్న ప్రభుత్వభూములు కబ్జాలు అవుతున్నా, పట్టించుకోకపోవటం శోచనీయమని, వెంటనే విచారణజరిపి ఆభూములను కాపాడాలని అన్నారు. ఈవిషయంపై రాష్ట్రమంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడినట్లు, ఇళ్లపట్టాలు ఉన్న వారికి పొజిషన్ ఇస్తామని హామీ ఇచ్చారని ఎంపి ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈవిషయంపై కలెక్టర్ గౌతమ్‌ను కూడా కలిసి మాట్లాడి, వివరించినట్లు ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. మేడ్చల్ కలెక్టరేట్ పేదప్రజలకు అసౌకర్యంగా ఉందని రావాలంటే ఎన్నో ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. తరువాత మేడ్చల్‌జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతి పత్రం వారు అందజేశారు. ఈధర్నాలో ఆయనతో పాటు రాష్ట్ర బిసిసంక్షేమసంఘం అధ్యక్షులు నీలం వెంకటేశ్, గుడిసెవాసుల సంఘం అధ్యక్షులు రవి, నాయకులు అంజి,నవీన్,అనంతయ్య,సోమయ్య, చిన్నబాబు,విష్ణు,అయ్యన్న, పలువురు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

-జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి ఎన్.శంకర్

**వికారాబాద్, మే 19, ప్రభాతవార్త:**
తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్ అన్నారు. నోడల్ అధికారి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియ న్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు రెండుసెషన్లలో నిర్వహిస్తున్నందున దానిక నుగుణంగా విద్యార్థుల కోసం ఆర్టీసీ రవాణా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రతి పరీక్షాకేంద్రంలో మెడికల్ డిపార్ట్మెంట్ ద్వారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్షలకు అంతరాయం లేకుండా విద్యుత్తు అందించడానికి సంబంధిత విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. పోస్టల్ డిపార్ట్మెంట్ పార్సెల్స్‌కోసం తగిన ఏర్పాట్లుచేస్తుందన్నారు. పరీక్షాకేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. పరీక్షలకు అవసరమైన ఇన్విజిలేటర్లకోసం సంబంధిత మండల విద్యాధికారిని సంప్రతించినట్లయితే కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షలు ఈనెల 22నుండి 28వరకు నిర్వహించడం జరుగుతుందని, పరీక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటిసంవత్సరం పరీక్షలు, ద్వితీయ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30గంటల నుండి 5.30గంటల వరకు నిర్వహిస్తామని అన్నారు. ఎండల తీవ్రతదృష్ట్యా పరీక్షాకేంద్రాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. పరీక్షాకేంద్రంలోకి సెల్‌ఫోన్స్, రిస్ట్‌వాచ్‌లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లకు అ నుమతి లేదన్నారు. జిల్లాలోని 10 పోలీస్‌స్టేషన్ల పరిధిలో 20పరీక్షాకేంద్రాలలో మొదటి సంవత్సరం జనరల్‌లో 5217, ఒకేషనల్‌లో 457, ద్వితీయ సంవత్సరం జనరల్‌లో 2071, ఒకేషనల్‌లో 314 విద్యార్థులు పరీక్షలకు హాజరువుతున్నారని తెలిపారు. పరీక్షలువ్రాసే విద్యార్థులు సకాలంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునేలా విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలన్నారు. విద్యార్థులు సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ళ నుండి హాల్ టిక్కెట్లు పొందవచ్చునని అన్నారు. ఈసమావేశంలో జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, సత్తయ్య, ఫ్లైయింగ్ స్క్వాడ్ మెంబర్ కుమారస్వామి, ప్రిన్సిపాళ్ళు సురేశ్వరస్వామి, వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్‌లో వ్యక్తి దారుణ హత్య

**మేడ్చల్, మే 19, ప్రభాతవార్త:**
మద్యంమత్తులో రైలుకింద పడిపోతావని హెచ్చరించి ఇంటికి తీసుకొచ్చినందుకుగాను బామ్మర్దినే హతమార్చిన ఘటన మేడ్చల్‌లో చోటు చేసుకుంది. ఈ నెల 16న ఓమహిళ హత్యకుగురై ఐదురోజులు గడవకముందే మేడ్చల్‌లో మరో దారుణహత్య జరిగింది. వివరాల ప్రకారం భవననిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న మోతీలాల్(45)ను అతని మేనత్తకొడుకైన శంకర్(35) సోమవారం ఉదయం 7.30గంటల ప్రాంతంలో కత్తితో పొడిచిచంపాడు. ఆదివారం రాత్రి మద్యంమత్తులో ఉన్న శంకర్, మోతీలాల్ నివాసముండే సరస్వతినగర్ పక్కనే ఉన్న రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫామ్ మీద శంకర్ పడుకుని పొర్లాడుతున్నాడు. దీంతో రైలుకింద పడి చనిపోతావని అతనిని మోతీలాల్ హెచ్చరించి అక్కడినుండి అతని ఇంటికి తీసుకెళ్లి వదిలివేశాడు. కాగా ఈవిషయంలో వారిరువురికి వాగ్వివాదంజరిగింది. సోమవారం ఉదయం ఇంటినుంచి పనిమీద బయటకు వచ్చిన మోతీలాల్‌ను శంకర్ తిడుతూ అతని వెనుకవచ్చి నడిరోడ్డుపై పొడిచి చంపి అక్కడినుండి పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న మేడ్చల్ సిఐ సత్యనారాయణ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆశ్రయం కల్పించిన పాపానికి హత్యకు గురైన మహిళ

-హంతకుడి రిమాండ్

**మేడ్చల్, మే 19, ప్రభాతవార్త:**
ఆశ్రయంకల్పించిన పాపానికి మహిళనుహతమార్చి పారిపోయిన హంతకుడిని మేడ్చల్ పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అత్వెల్లి గ్రామంలో ఈనెల 16న మహిళను హత్యచేసిన సంఘటన తెలిసిందే. ఈకేసును పోలీసులు మూడురోజుల్లో ఛేదించారు. ఈఘటనపై సోమవారం డిసిపి కోటిరెడ్డి మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వివరాల వెల్లడించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి అత్వెల్లిలో దాసరి లక్ష్మీ(50) ఆరునెలలుగా నివాసముంటుంది. కాగా ఈమెకు పరిచయస్తురాలైన దిల్‌సుక్‌నగర్‌లో నివాసముంటున్న ఓమహిళ తనకొడుకు రాకేష్(24) పనీపాటాలేకుండా జులాయిగా తిరుగుతున్నాడని, అతనికి ఏదైనా పని చూపించమని లక్ష్మీని కోరింది. అందుకు సరే అని చెప్పడంతో ఈనెల 15న రాత్రి లక్ష్మీతోపాటు రాకేష్, అతని తల్లి ముగ్గురు కలిసి కల్లు సేవించారు. అనంతరం రాకేష్‌ను లక్ష్మీ వద్ద ఉంచి అతని తల్లి వెళ్లిపోయింది. రాత్రికి రాకేష్‌ను లక్ష్మీ తన ఇంటికి తీసుకెళ్లి ఆశ్రయం కల్పించింది. మత్తులో ఉన్న అతనికి లక్ష్మీ నగలపై కన్నుపడి ఆమె ఒంటిపైన ఉన్ననగలను దోచుకోవడానికి ప్రయత్నించగా ఆమె ప్రతిఘటించింది. అక్కడే ఉన్న కూరగాయలు కోసే కత్తిపీటతో లక్ష్మీ చెవులు, ముక్కు, గొంతు కోసి ఆమెను హతమార్చి నగలను దోచుకున్నాడు. అనంతరం ఆధారాలు తెలవకుండా ఉండటానికిగాను ఆమెపైబట్టలువేసి నిప్పంటించి ఇంటికి తాళంవేసి నగలతో పారిపోయాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేపట్టిన పోలీసులు ప్రత్యేకబృందాలు సాంకేతిక, సిసిఫుటేజీ ఆధారంగా నిందితుడిని పట్టుకుని అతని వద్ద సుమారు రూ.53వేల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎసిపి శంకర్‌రెడ్డి, సిఐ సత్యనారాయణ, ఎస్ఐలు మన్మధరావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ వేగవంతం చేయండి

-కలెక్టర్ సి.నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతూన్న కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి అర్బన్, మే 19, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్లగ్రౌండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని గడువు లోపు పూర్తిచేయాలని సంబంధిత ఎంపిడివోలను, మున్సిపల్ కమిషనర్లను జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లాకలెక్టర్ సి.నారాయణరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్‌తోకలిసి ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండ్ ప్రక్రియ, రాజీవ్ యువ వికాసం, తాగునీటిపై సంబంధిత ఎంపిడివోలు, మున్సి పల్ కమిషనర్లతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు తమపరిధిలో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించడం జరిగింది. ఈనెల 25వ తేదీవరకు గ్రౌండింగ్ ప్రక్రియ 100శాతం పూర్తిచేయాలని సూచించారు. మంజూరు అయిన ప్రతి ఒక్కటి గ్రౌండ్ చేయాలని తెలిపారు. ఈప్రక్రియ స్పెషల్ డ్రైవ్ లాగా నిర్వహించాలని అన్నారు. రాజీవ్‌వికాసంపై సమీక్షిస్తూ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించడం జరిగింది. మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తాగునీటిపై సమీక్షిస్తూ వేసవిలో ఇప్పటివరకు జిల్లాలో తాగునీటి సమస్యలు రాకుండా బాగా పనిచేయడం జరిగిందని, రాబోయే 20రోజులవరకు కూడా ఇదేవిధంగా ఎలాంటి సమస్యలు, ఇబ్బందులుతలెత్తకుండా అధికారులు పనిచేయాలని అన్నారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపుకలెక్టర్ ప్రతిమాసింగ్, డిఆర్‌ఓ సంగీత, జిల్లా పరిషత్ సిఈఓ కృష్ణారెడ్డి, ఆర్డీఓలు వెంకట్రెడ్డి, అనంత్‌రెడ్డి, డిఆర్డీఎ పిడి శ్రీలత, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, బిసివెల్ఫేర్ అధికారి కేషురామ్, ఈడి ఎస్‌సికార్పొరేషన్ పద్మావతి, ఈఈ మిషన్‌భగీరథ రాజేశ్వర్ రావు, ఎఈలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అవార్డులు బాధ్యతను పెంచుతాయి

### -సర్కిల్ దళితరత్న అవార్డు గ్రహీతలు



**అత్తాపూర్ మే19,ప్రభాతవార్త :**
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుల 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ఆధ్వర్యంలో సోమవారం సికింద్రాబాద్ క్లాసిక్ గార్డెన్ ఫంక్షన్‌లో దళిత రత్న అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు చైర్మన్ ఇటుకరాజు, ఎమ్.ఆర్.పి.ఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహా మాదిగ ,సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్‌ల చేతుల మీదుగా దళితరత్న అవార్డులను రాజేంద్రనగర్ సర్కిల్‌కి చెందిన మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....నిస్వార్థంగా సమాజానికి తమ బాధ్యతగా దళిత జాతికి సేవలందిస్తున్న వారికి ఈ దళిత రత్న అవార్డు ప్రధానంతో సమాజం పట్ల మెరుగైన సేవలు అందించడంలో ఇంకా బాధ్యత పెరుగుతుందని అన్నారు. అవార్డు అందుకున్న వారిలో పోయిల మోహన్ రావు,టి.ఆర్.శ్రీరాములు మాదిగ,గోల్కొండ రాజు కుమార్ మాదిగ,జాలిగం జనార్ధన్ మాదిగ,పలుగుచెరువు మహేష్ మాదిగ, ఎడ్లకాడి సూర్యం మాదిగ,ఎన్. వెంకటేష్ మాదిగ,వీర్లపల్లి నవీన్ మాదిగ,యంజాల కిషోర్ మాదిగ,చంద్రయ్య మాదిగలు ఉన్నారు.

## ప్రశాంత వాతావరణలో పండుగలు జరుపుకోవాలి

### -రాజేంద్రనగర్ ఎసిపి శ్రీనివాస్



**అత్తాపూర్ మే19,ప్రభాతవార్త :**
కులమతాలకు అతీతకంగా పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎసిపి శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముస్లిం మతపెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ....బక్రీద్ పర్వదినని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మన మతాన్ని, సంస్కృతిని మనం పాటి స్తూనే ఇతరుల మతాలను గౌరవిస్తేనే సోదర సౌభాతృత్వం పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సహకరించాలని నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బక్రీద్ పండుగకు సంబంధించిన పలు సూచనలను మతపెద్దలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ నాగేశ్వర రావు,ఎస్ఐ,తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రిపురంవార్డులో డిప్యూటీ కమిషనర్ తనిఖీ



**అత్తాపూర్ మే19,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఎప్పటికప్పుడు చెత్త సేకరణ చేస్తూ కాలనీలను సిబ్బంది శుభ్రంగా ఉంచాలని డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శాస్త్రిపురం వార్డులోని ఆదిబా మసీదు వద్ద జివిపిని డిప్యూటీ కమిషనర్ రవి కుమార్ తనిఖీ చేశారు.రాత్రి షిఫ్ట్ సమయంలో చెత్తను తొలగించనందుకు రాంకీకి 10000/ జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సిబ్బంది పరిసరాలను ఎప్పటికప్పుడు క్లిన్ చేస్తూ విధులను శుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రజలకు కూడా స్వచ్చ రాజేంద్రనగర్‌కు సహకరించాలని సూచించారు.

## మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలి : రాజేష్ కుమార్ అగర్వాల్

**చార్మినార్,మే 19 ప్రభాతవార్త :** పాతబస్తీ గుల్జారాహౌస్ అగ్ని ప్రమాదం మృతుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,ప్రముఖ వ్యాపార వేత్త రాజేష్ కుమార్ అగర్వాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఒకే కుటుంబానికి చెందిన పది హేడు మంది అగ్ని ప్రమాదంలో మృతి చెందడం చాలా దురదృష్టకరమని ఆయన తెలిపారు.అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం చేసి అన్ని విధాల ఆదుకోవాలని,ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృత్తం కాకుండ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.రాజేష్ కుమార్ అగర్వాల్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### జూన్ 2వ తేదీలోగా ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలి

**సైఫాబాద్, మే 19 ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ కో-ఆర్డినేషన్ కమిటీ పనిచేస్తుందని, ఉద్యోగ సంఘాలకు ఎంత మాత్రం వ్యతిరేకత కాదని కమిటీ తెలిపింది. ఈ మేరకు సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ ప్రతినిధులు మాజీ వి.శ్రీనివాస్‌గౌడ్, శాసన మండలి మాజీ స్పీకర్ స్వామిగౌడ్, నాయకులు పాతూరి సుధాకర్‌రెడ్డి, దేవిప్రసాద్, విఠల్ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను తెలంగాణ అవిర్భావ దినోత్సవం జూన్ 2వ తేదీలోగా పరిష్కారించాలని, ఐదు డిఎలను ప్రకటించాలని, అలాగే పిఆర్సీని ప్రకటించాలని, పెన్షనర్స్‌కు బెనిఫిట్స్‌తోపాటు, పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, హెల్త్ కార్డులు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ప్రతి కార్పోరేట్ ఆసుపత్రిలో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గత ఏడాది కాలంలో పదవి విరమణ చేసిన 10 వేల మందికి రిటైర్డ్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వేసిన మంత్రుల కమిటీ, అధికారుల కమిటీ ఉద్యోగుల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు. త్వరలో తమ కమిటీ అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులతో సమావేశమై ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తామని వారు హెచ్చరించారు.

## సమాచార కమిషనర్ల నియామకాలలో సామాజిక ఉద్యమకారుల స్థానమేది : వంశి కృష్ణ

**హైదరాబాద్ మే 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార కమిషనర్ల నియామకాల్లో ఉదయ్మకారులకు స్థానం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్త చేసారు. రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్లను ఇటీవల నియమించిన ప్రభుత్వం అందులో ఒక్క సామజిక ఉద్యమకారులను కానీ, ఒక బీసీకి గాని ఇవ్వకపోవడం బాధాకరమని జూనియర్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జక్కుల వంశీ కృష్ణ, కోలా జనార్ధన్ అన్నారు. ఇక ముందు నియమించే రెండు పోస్టులలోనైనా సామజిక ఉదయ్మకారులకు, బీసీలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేసారు.

## పాసు బుక్కులు ఇవ్వాలని ప్రజావాణిలో ఫిర్యాదు..

**దుండిగల్, మే 19, ప్రభాతవార్త**
దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో బౌరంపేట్ 166 సర్వే నెంబర్ లావణ్య పట్టా భూమిని భూ భారతి ఆన్‌లైన్‌లో చేర్చి పాసు బుక్కులు ఇవ్వాలని సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ప్రజావాణిలో పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నిధులు మా నీళ్ల మా భూములు మాకే అని పోరాడి సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ వచ్చినం కనే మా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతు లావణ్య పట్టా భూమి తెలంగాణ రాక ముందు 2014 వరకు రైతులకు హక్కులు ఉండి తరువాత 2015 రైతుల హక్కులు తొలగించడం చాలా బాధాకరమని అన్నారు. నాడు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ నాయకుల సొంత లాభం కోసం రైతులకు అన్యాయం చేయడం జరిగిందన్నారు. గత పదేళ్లుగా అధికార పార్టీ నాయకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినాము. ధరణిలో చేర్చి లావణ్య పట్టా పాసుబుక్కుల వస్తే రైతు బంధు, రైతు రుణాలు, కనీసం రైతు చనిపోతే రైతు భీమా అయిన వస్తుందని ఎన్నో ఆశలతో చూశాము. ఎప్పుడు వెళ్లిన వారం, పది రోజుల్లో పని అయిపోతుందని చెప్పి కాల యాపన చేసి మాకు అన్యాయం చేశారని అధికారుల వద్ద రైతులు తీవ్ర మనోవేదన చెందారు. అనంతరం అధికారులు స్పందిస్తూ మీ మండలంలో మీ గ్రామం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తామని, అందులో ధరణిలో మిస్సింగ్ కింద అప్లై చేసుకునే అవకాశం ఉందని, మీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలియజేశారు. తదనంతరం బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం మారడం పథకాలు మారడం ధరణి తీసేసి భూ భారతి ఏర్పాటు చేయడం ఎంత వరకు రైతులకు ప్రయోజనం ఉంటుందో చూడాలన్నారు. దీని వలన ఇప్పుడైనా మా రైతుల కష్టాలు తీరుతాయని ఆశిస్తున్నామన్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, అరుణ్ రావ్, శ్రీనివాస్ రెడ్డి, రాము, ఎన్ శ్రీపాల్ రెడ్డి, రైతులు వై శ్రీనివాస్ రెడ్డి, తలారి రాము, ఎం జీతయ్య, బాలాగారి బలరాం, కొమ్ము వీరయ్య, సిహెచ్ జీతయ్య, దుర్గేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రజావాణిలో పిర్యాదు చేస్తున్న బిజెపి శ్రేణులు, రైతులు

## రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రంథాలకు సారస్వత పరిషత్తు పురస్కారాలు : కార్యదర్శి డా. చెన్నయ్య

**నాంపల్లి, మే 19 ప్రభాతవార్త :** అనేక సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రస్థాయిలో తెలంగాణకు చెందిన వారికి వివిధ ప్రక్రియల్లో రచయితలకు తెలంగాణ సారస్వత పరిషత్తు ఉత్తమ గ్రంథ పురస్కారాలు అందిస్తున్నట్లు, ఇందులో భాగంగా 2025 సంవత్సరానికిగాను ఆయా పురస్కారాలను పరిషత్తు కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సోమవారం ప్రకటించారు. ఈ సంవత్సరం అత్యధికంగా వచనకవితలలో 48 గ్రంథాలు పోటీకీ వచ్చాయని, పోటీకి వచ్చిన పుస్తకాలను ఒక్కోనప్రక్రియలో ముగ్గురు న్యాయనిర్ణేతలకు పంపి పురస్కారాలకు రచయితలను ఎంపికచేసినట్లు వివరించారు. త్వరలో హైదరాబాద్‌లో జరిగే ప్రత్యేక ఉత్సవంలో పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన ప్రముఖ అతిథుల చేతులమీదుగా ఈ పురస్కారాలు ప్రదానం చేస్తామని, పురస్కారం కింద ఒక్కొక్కరికి 20వేల రూపాయల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరిస్తామని డా. జె.చెన్నయ్య తెలిపారు. పురస్కార వివరాలు తెలుపుతూ పద్య/గేయ కవిత్వంలో డా. కాంచనపల్లి గోవర్ధనరాజు రచించిన నిరుడు కురిసిన నిప్పు-బల్మూరి కొండలరాయుడు గ్రంథం; వచన కవిత్వంలో ఉదారి నారాయణ రచించిన మళ్లీ మనిషిలోకి కవితా సంపుటి పురస్కారాలకు ఎంపికయ్యాయన్నారు. నవలా విభాగంలో డా. కాలువ మల్లయ్య రచించిన గువ్వలచెన్నా నవల; సాహిత్య విమర్శలో డా. సంగిశెట్టి శ్రీనివాస్ రచించిన సవారు ముస్లిం వ్యాసాలు; కథాప్రక్రియలో రామాచంద్రమౌళి రచించిన నిర్వాణ కథల సంపుటి; ఇతర ప్రక్రియల విభాగంలో డా. సంగనభట్ల నరసయ్య రచించిన కోటిలింగాల తెలంగాణ ప్రాచీన చారిత్రక వ్యాసాలు గ్రంథానికి, బాలసాహిత్యంలో డా. అమరవాది నీరజ రచించిన ఏడురంగుల జెండా పుస్తకం పురస్కారాలకు ఎంపికయ్యాయని పేర్కొన్నారు. ప్రముఖ సాహితీవేత్తలు డా. ఎన్. ఆర్.వెంకటేశం, ఎలనాగ, రంగరాజు పద్మజ, రూప్‌కుమార్ డబ్బీకార్‌లకు వరిష్ట పురస్కారాలు ఆందజేస్తామని చెన్నయ్య విశదీకరించారు.

## 31న జలవిహార్‌లో టిజెఎఫ్ రజతోత్సవాలు

### -తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ

**హైదరాబాద్, మే 19,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ చెప్పారు. ఈమేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మే 31న జలవిహార్ లో నిర్వహించే టీజేఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ 2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించింద వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించింది ఆన్నారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని టీజేఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ అన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, ఎ. రమణ కుమార్, పి.శశికాంత్, ఎం.వి.రమణ, కోశాధికారి పి.యోగానంద్, జాయింట్ సెక్రటరి యార నవీన్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, టీయూడబ్ల్యు జే హైదరాబాద్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాకేష్ రెడ్డి, సోమేశ్వర్, కోశాధికారి బాబు రావు, కళ్యాణ్ చక్రవర్తి, చిన్న పత్రికల సంగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆగస్టిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అల్లం నారాయణ, క్రాంతికిరణ్, మారుతీసాగర్ తదితరులు

## బక్రీద్‌కు ఆవు మాంసంను అమ్మవద్దు

### - నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి


సమావేశంలో పాల్గొన్న ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తదితరులు.

**నార్సింగి, మే 19 ప్రభాతవార్త :** బక్రీద్ పర్వదినం సందర్భంగా నార్సింగి పరిధిలో ఆవు మాంసంను అమ్మవద్దని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నార్సింగి మార్కెట్ కమిటీ కార్యాలయంలో ముస్లింలకు అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి మాట్లాడుతూ వచ్చే బక్రీద్ పర్వదినం ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. మన మతాన్ని, సంస్కృతిని మనం పాటిస్తూనే ఇతరుల మతాలను గౌరవిస్తేనే సోదర సౌభాతృత్వం పెరుగుతుందన్నారు. ఆవులను ఓ వర్గం ప్రజలు పూజిస్తారు కావున బక్రీద్ సందర్భంగా నార్సింగిలో ఆవులను అమ్మడం, కొనడం, ఆటి మాంసంను విక్రయించడంను నేరంగా పరిగణిస్తామన్నారు. చట్టానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, శాంతి సౌభాతృత్వాలు పరిడవిల్లేలా నడుచుకోవాలని ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఏర్పుల కుమార్, తలారి ప్రేమ్ కుమార్, ధర్మపురి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఎసిపిగా సిహెచ్.శ్రీకాంత్

**చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:** చిక్కడపల్లి పోలీసుసబ్ డివిజన్ ఏసీపీగా సిహెచ్.శ్రీకాంత్‌ను నియమిస్తూ రాష్ట్ర డిజీపీ సోమవారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకు ఏసీపీగా బాధ్యతలను నిర్వహిస్తున్న ఎల్.రమేష్‌కుమార్‌ను డీజీపీ కార్యాలయానికి రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా 'ప్రభాతవార్త'తో శ్రీకాంత్ మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. బాధితులకు ఎలాంటి సమస్య ఉన్నా సత్వరమే పరిష్కరించడానికి శాయాశక్తులా ప్రయత్నిస్తానన్నారు. ఎటువంటి సమస్యలున్నా వాటి పరిష్కారం కకోసం నేరుగా కలువవచ్చని, ఫ్రెండ్లీ పోలీసింగ్ వాతావరణాన్ని గాంధీనగర్ పోలీసుసబ్ డివిజన్ పరిధిలోని దోమలగూడ, గాంధీనగర్, లేక్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో మరింత ధృడం చేస్తానన్నారు.ఈ రకంగా ప్రజలందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగ్గా పనిచేస్తానన్నారు. చిక్కడపల్లి డివిజన్ పరిధిలోని ముషీరాబాద్, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని అన్నారు.

## ప్రజల ఇబ్బందులపై అధికారులు వేగంగా స్పందించాలి

### - బిఆర్ఎస్ మణికొండ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ


మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో పర్యటిస్తున్న బిఆర్ఎస్ నాయకుల దృశ్యం

**నార్సింగి, మే 19 ప్రభాతవార్త :** ప్రజల ఇబ్బందులపై అధికారులు వేగంగా స్పందించాలని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. సోమవారం మణికొండలోని అల్కాపూరి టౌన్‌షిప్‌లో బిఆర్ఎస్ నాయకులు గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంచినీటి సరఫరాను పెంచాలని, ఎస్టీపీల ద్వారా మురుగునీటిని శుద్ది చేసి నాలాల్లో వదులాలని, నిర్మాణ వ్యర్థాలను రోడ్లపై వేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని, త్వరగా వాటిని తొలగించాలని, గోతులమయమైన రోడ్లను బాగు చేయించాలని స్థానికులు బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల పాలన ముగిసిన తరువాత అధికారులు జవాబుదారి తనంతో పని చేయడం లేదన్నారు. ప్రజలు ఏ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా వేగంగా స్పందించాలని కోరారు. మంచినీటికి మణికొండ వాసులు అల్లాడిపోతున్నారని, ట్యాంకర్లపై ఆధారపడుతున్నారన్నారు. మురుగు నీటిని చెరువుల్లో కాకుండా ప్రత్యేక లైన్ ద్వారా మూసీలోకి వదులాలని పేర్కొన్నారు. ఒకే ప్రాంతంలో ఉన్న ఆస్థులకు ఒకే రకమైన రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేయకుండా, ఇష్టానుసారంగా వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. భూగర్భ నీటి మట్టం పెరిగేలా ప్రతీ ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. అల్కాపూర్ టౌన్‌షిప్ నుంచి నార్సింగి మిలిటరీ రోడ్డు వేసేలా అధికారులు ప్రయత్నించాలన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, కిరణ్, రాజేంద్రప్రసాద్, ఆరిఫ్, సుమ నళిని, బాలాజి, రమణమూర్తి పాల్గొన్నారు.

### డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థీవదేహానికి ఎమ్మెల్యే నివాళి

**కెపిహెచ్బి కాలనీ, మే 19, ప్రభాతవార్త**
కూకట్పల్లి పీపుల్స్ హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాపరెడ్డి పార్థివ దేహానికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డితో ఉన్న అనుబంధాన్ని మాధవరం కృష్ణారావు గుర్తు చేసుకుంటూ పీపుల్స్ హాస్పిటల్ ద్వారా కూకట్పల్లి ప్రజలకు వైద్య సేవలు అందించడం ద్వారా ఎంతో సేవ చేశారని అన్నారు.

## అన్నమార్యుల సంకీర్తన లేకుండా కచేరీలకు ముగింపులేదు : డా. శేషుబాబు

**రవీంద్రభారతి, మే 19 ప్రభాతవార్త :** శ్రీ అన్నమాచార్యుల సంకీర్తన ఒక్కటైనా లేకుండా సంగీత కచేరీల ప్రదర్శనలకు ముగింపు ఇవ్వమని సుప్రసిద్ధ శాస్త్రీయ కూచిపూడి నాట్యగురువు యక్షకంఠీరవ డా. పసుమర్తి శేషుబాబు అన్నారు. సంగీతం లేనిదే నాట్యంలేదు, నాట్యం లేనిదే సంగీతమూ లేదని, రెంటిలోనూ పంచజాతులున్నాయన్నారు. శ్రీ తాళ్లపాక అన్నమయ్య 617వ జయంతిని పురస్కరించుకొని ప్రముఖ సాంస్కృతిక సంస్థ భారత్ ఆర్ట్స్ అకాడమీ రవీంద్రభారతి ప్రధాన మందిరంలో 14గంటలపాటు ఏకధాటిన నిర్విరామంగా అన్నమయ్యకు ప్రతిష్టాత్మకంగా సంగీత నృత్యనీరాజనం కన్నులపండువగా నిర్వహించడం శ్లాఘనీయమని నిర్వాహకురాలు, సంస్థ అధ్యక్షురాలు లయన్ లలితారావు, బృందాన్ని, నాట్యగురువులను, కళాకారుల తల్లిదండ్రులను అభినందించారు. సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ అధ్యక్షోపన్యాసంలో భారత్ ఆర్ట్స్ భారతీయ సంప్రదాయాన్ని, భారతీయతను నేటి సమాజానికి అందించడం హర్షదాయకమన్నారు. నాట్యం సమాహార కళని, భగవత్ సాక్షాత్కారానికి సంగీతం, నాట్యం రెండూ ప్రధానమేనని, నృత్యగురువులు మన సంప్రదాయాన్ని శాస్త్రీయతను కొనసాగించాలని కోరారు. అన్నమయ్యలో అమ్మ, అన్న, అయ్య ఉన్నారని, సమస్త చరాచర జీవకోటికి దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామిని ఆరాధించిన అక్షర అవధూత, మూర్తీభవించిన భక్తాగ్రేసరుడు శ్రీ తాళ్లపాక అన్నమార్యులకు 617వ జయంతికి సంగీత నృత్యనీరాజనం కళాకారులచే సమర్పించడం అద్వితీయమని కొనియాడారు. చివరిగా ముఖ్యఅతిథి డా. పసుమర్తి శేషుబాబు విశిష్ట అతిథులు దైవజ్ఞశర్మ, డా. వనజ ఉదయ్, డా. అశోక్, లయన్ లలితారావు తదితరులతో కలిసి సంగీత నృత్యగురువులను ఘనంగా సన్మానించారు. వందలాదిమంది చిన్నారి నృత్యకళాకారుల అన్నమయ్య సంగీత నృత్యనీరాజనంతో ఆధ్యాత్మికశోభ వెల్లివిరిసి ఆహుతులను భక్తిమార్గంలో పయనింపజేసింది.


గురువు శేషుబాబును సత్కరిస్తున్న దైవజ్ఞశర్మ, వనజ ఉదయ్, లలితారావు, అశోక్ తదితర అతిథులు

## అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ మెమోరియల్ దినోత్సవం



అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ మెమోరియల్ దినోత్సవం సందర్భంగా కొవొత్తులతో ర్యాలీ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:**
వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.వి.నిరంజన్‌రెడ్డి, ఎస్. మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్క్‌లో అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్‌లైట్ మెమోరియల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొవొత్తులతో ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ ఎయిడ్స్ శాఖ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ఎయిడ్స్‌కు గురైన వారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఎయిడ్స్ పట్ల అవగాహన, నివారణ ప్రయత్నాలకు సమాజం సమిష్టి నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో కోశాధికారి దశరథ్, ఉపాధ్యక్షుడు కళ్యాణ్‌నాయక్, కోట రమేశ్ తదితరులు పాల్గొన్నారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై జరిగే పోరాటంలో నిరంతర విద్య, సానుభూతి ప్రాముఖ్యతను కనబర్చాలన్నారు.

### నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే ముఠాగోపాల్


పనులను పరిశీలిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:** ముషీరాబాద్ నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో నాలా స్లాబ్ పనులను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాలు పడేలోపు ఈ పనులను పూర్తి చేయాలని అన్నారు. సోమవారం డివిజన్‌లోని ఆనంద్ నర్సింగ్ హోమ్ ఎదురుగా నాలా స్లాబ్ వర్కు పనులను బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహాతో కలిసి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయక కార్యదర్శి సురేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ చిట్టి, మాధవ్, రవి యాదవ్, సత్యనారాయణ, బ్రహ్మం అబ్బు బాయ్, వి ఎస్ రావు, విక్కీ, మేడి సత్యనారాయణ, లక్ష్మీపతి, మహమ్మద్, సుబ్బారావు, ధర్మ, యూనిస్, జి హెచ్ ఎం సి డి ఈ సన్నీ, ఏఈ విశేష్ తదితరులు పాల్గొన్నారు. ..

### హోప్ ఆఫ్ హంగర్ సంస్థ సేవలు అభినందనీయం...


నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కెపిహెచ్బి కాలనీ, మే 19, ప్రభాతవార్త**
హోప్ ఆఫ్ హంగర్ సంస్థ సేవలు అభినందనీయమనీ ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు. హోప్ ఆఫ్ హంగర్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా డివిజన్ పరిధిలో ఉన్న వృద్ధ నిరుపేద మహిళలకు బియ్యం, నిత్యావసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తమ డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హోప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో షౌకత్ అలీ మున్నా, వెంకటేశ్వరావు, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యాపారవేత్త అనుమానాస్పద మృతి

**పేట్ బషీరాబాద్, మే 19, ప్రభాతవార్త :** ఎన్‌సిఎల్ కాలనీలోని ఫ్లెజంట్ వాలీ అపార్ట్‌మెంట్‌లో ఒక వ్యాపారవేత్త అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందిన ఘటన చోటు పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేసుకుంది. మృతుడు పి.వి. రామ్మోహన్ రావు (60) కాగా, ఆయన ఫ్లాట్ నెంబర్ 301లో నివసిస్తున్నారు.సోమవారం ఉదయం 9 గంటల సమయంలో అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ జె. సూర్య రోజులాగే డోర్ కొట్టిన సమయంలో లోపలి నుండి దుర్వాసన రావడంతో అప్రమత్తమయ్యాడు. అనంతరం అపార్ట్‌మెంట్ సభ్యుడు వేణుకి సమాచారం అందించి, వారి సహకారంతో లోపలికి వెళ్లగా రామ్మోహన్ రావు అచేతన స్థితిలో కనబడ్డారు. వెంట నే అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. డాక్టర్లు వచ్చి పరిశీ లించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి నోటి నుండి తెల్లని నురుగు రావడం, రెండు చేతులు ముడు చుకున్న స్థితిలో ఉండటం కారణంగా మొదట అనుమానం వ్యక్తమైంది. మృతుడికి షుగర్, ఇతర ఆరోగ్య సమస్యలున్న ట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆయన రెగ్యులర్‌గా ఇన్సులిన్ వాడుతూ ఉండేవారని తెలిపారు. మొదటిగా ఎలాంటి అనుమానం లేనప్పటికీ, పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కుటుంబ సభ్యులు కోరారు. ఈ మేరకు ఎం. రమేష్, మృతుడి బావమరిది, పేట్ బషీర్‌బాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### రచయిత్రి నాట్యగురు ఉమాభారతికి వంశీ-ఎన్‌టిఆర్ ప్రవాస భారతీయ పురస్కార ప్రదానం

**రవీంద్రభారతి, మే 19 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, జె.వి.పబ్లికేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి, నృత్యకోవిద, నాట్యగురువు, సినీనటి కోసూరి ఉమాభారతికి ప్రతిష్టాత్మక వంశీ-ఎన్.టి.ఆర్ ప్రవాస భారతీయ పురస్కారం ప్రదానం చేశారు. ఇందుకు వేదికైన రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో వంశీ సంస్థల వ్యవస్థాపకుడు కళాబ్రహ్మ, శిరోమణి డా. వంశీరామరాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం మాజీ అధ్యక్షుడు డా. పి.విజయబాబు, డా. సమ్మెట విజయ, సంతోష్‌బాబు, నండూరి సుందరీ నాగమణి తదితరులతో కలిసి ముందుగా కోసూరి ఉమాభారతిని ఘనంగా సన్మానించి వంశీ ఎన్‌టిఆర్ ప్రవాసభారతీయ పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం ఉమాభారతి రచించిన హృదయగానం నవలను డా. పి.విజయబాబు ఆవిష్కరించగా నండూరి సుందరి నాగమణి పుస్తక విశ్లేషణ కావించారు. చివరిగా ఉమాభారతి రచించిన పుస్తకాలు నాట్యభారతీయంను డా. సమ్మెట విజయ; ఉమాభారతి కథలును సంతోష్‌బాబు కల్వకోట విశ్లేషణ చేశారు.

### తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సమావేశం

**చిక్కడపల్లి, మే 19 ప్రభాతవార్త:** గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ రోడ్ అండ్ బిల్డింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో సోమవారం విద్యుత్తు, నీటిపారుదల శాఖలతో పాటు జిహెచ్ఎంసి ప్రభుత్వ రంగ శాఖల ఇంజనీర్లతో తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్. తెలంగాణ బిల్డర్స్ అసోసియేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశం వివరాలను బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ఎల్కక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాజీద్ అహ్మద్ వెల్లడించారు. ఎస్ ఓ ఆర్ గురించి పలు విషయాల పైన సుదీరంగా చర్చ జరిపారు. ఇప్పుడు ఉన్నటువంటి అధునాతన యుగంలో మెటీరియల్ కాస్ట్. లేబర్ కాస్ట్. పెరగడం వల్ల పనులు చేయలేకపోతున్నారని, ఎస్ ఎస్ ఆర్ రేట్ల పెంపుపై నిర్ణయం తీసుకోవాలని మాజీద్ సూచించారు. దీంతో పాటు చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు విషయంలో సకాలంలో వచ్చేటట్లు ఏర్పాటు చేయాలని. ఎస్ ఎస్ ఆర్ రేట్లు అన్ని డిపార్ట్మెంట్లో ఒకే రేటు విధానం ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎల్కక్ట్రికల్ కాంట్రాక్టర్స్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వై లింగారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ ఇన్ బోర్డ్ మాజీ మెంబర్ సదానంద్ గౌడ్. మాజీ మెంబర్ నక్క యాదగిరి. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుజయ్ కుమార్. శీను నాయక్. రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కెపిహెచ్‌బి కాలనీలో ఘనంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం


విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కెపిహెచ్బి కాలనీ, మే 19, ప్రభాతవార్త**
కెపిహెచ్బి కాలనీ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రీ మహాదేవ జీర్ణోద్ధరణ సహిత శ్రీ పార్వతి దేవి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాజేశ్వరరావు పాల్గొని శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారి దివ్యదర్శనమును గావించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదఆశీర్వచనలతో ఆశీర్వదించగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. రాజేశ్వరరావు ఆలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలుసుకొని ఆలయ కమిటీ సభ్యులకు కొన్ని సలహాలు సూచనలు చేశారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా తన చేతుల మీదుగా వడ్డించి సేవ చేసుకున్నారు. తదనంతరం కమిటీ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్.ఎస్.ఎన్ రాజు, ఎల్లారెడ్డి, వి శ్రీనివాసరావు, ఏ ప్రదీప్, తుల్జా గణేష్, సత్యనారాయణ, బాలాజీ నగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు గోపి వారి మిత్ర బృందం, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## హైదర్షాకోట్‌లో స్వాధ్యాయ సత్సంగానికి స్థలం కేటాయించాలని వినతి

**నార్సింగి, మే 19 ప్రభాతవార్త :**
గండిపేట మండలం హైదర్షాకోట్ గ్రామంలో స్వాధ్యాయ సత్సంగం, యోగా భవనాలకు ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, భవనాన్ని నిర్మించి ఇవ్వాలని స్థానిక ప్రజలు సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వాధ్యాయ సత్సంగం ప్రతినిధులు మాట్లాడుతూ గత 40.సంవత్సరాల నుంచి హైదర్షాకోట్, బండ్లగూడ, కోకాపేట్, పీరంచెరువు, గంధంగూడ, నార్సింగి, మంచిరేవుల, షేక్‌పేట్ గ్రామాలలో పాండురంగ శాస్త్రి ప్రవచనాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను మెరుగైన సమాజ స్థాపనలో భాగస్వాములను చేయడం జరుగుతుందన్నారు. ఈ సత్సంగం కోసం 300.గజాల స్థలంను కేటాయించి, భవన నిర్మాణం పూర్తి చేయించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరామన్నారు. మా వినతిపత్రంను చదివిన తరువాత ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని, త్వరలోనే మీ కోరిక నెరవేరుతుందని హామీనిచ్చారని తెలిపారు.

## ఉపాధిహామీ పథకం రికార్డులు తనిఖీ



కార్యాలయంలో ఎంపిడిఓ శైలజ, ఎపిఓ లింగయ టిఈ శివశంకర్

**యాచారం, మే19, ప్రభాతవార్త :** నేడుయాచారంమండల కేంద్రములోనిమహిళసమాఖ్య భవనంలో మహాత్మా గాంధీజాతీయ గ్రామీణఉపాధి హామీ పథకం 16వ విడత సాంజిక తనిఖీ నిర్వహించనున్నట్లు ఇంచార్జీ ఎంపిడిఓ శైలజ తెలిపారు. సోమవారం మండలపరిషత్‌కార్యాలయంలో ఎంపిడిఓ ఆధ్వర్యంలో ఏపివో లింగయ్య, ఉపాధి హామీ ఇంజినీర్ శివశంకర్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. మాహాత్మగాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం విడత సామాజిక తనిఖీ 24గ్రామపంచాయతీలకు సంబంధించిన సామాజికతనిఖీ ఉంటుందని పేర్కొన్నారు.కార్యక్రమానికి వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతి నిధులు, సంబంధిత శాఖ అధికారులు, ఉపాధి కూలీలు హాజరు కావాలని కోరారు.

## పుస్తె మెట్టెలు అందజేత



**కేశంపేట మే19 ప్రభాతవార్త** : కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్ల లలిత ఆచారి మనవరాలు పెళ్ళికి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు కణం ప్రేమ్ కుమార్ గౌడ్ సోమవారం పుస్తెమెట్టెలనుఅందజేశారు.రవీందర్ గౌడ్,భారతమ్మ,ఉదయ్‌గౌడ్, శ్రీకాంత్ గౌడ్,శ్రీశైలం యాదవ్, రఘు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించండి



రైతుతో మాట్లాడుతున్న మహ్మద్ అలీఖాన్ బాబర్

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే19 :** షాద్‌నగర్ నియోజకవర్గ రైతాంగం తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించాలని,ప్రైవేటు వ్యాపారులకు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్ బాబర్ రైతులకు సూచించారు. సోమవారం షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో స్థానిక పాలకవర్గం సభ్యులతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు.ప్రైవేటు వ్యాపారులకు ధాన్యాన్ని విక్రయించవద్దని, ప్రభుత్వానికి ఇస్తే క్వింటాలుకు రూ.2350తో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.500బోనస్‌ఇస్తుందని తెలిపారు.ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వడం ద్వారా రైతులకు మద్దతుధర లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వ మద్దతు ధరకు తక్కువగాధాన్యంతీసుకోవద్దనిప్రైవేటువ్యాపారులను కమిటీ సభ్యులు వాచ్చరించారు.ఒకవేళరైతులనుఇబ్బందులకు గురిచేస్తే లైసెన్సులు రద్దు చేస్తామనిఅన్నారు. రైతులు ఎలాంటిఇబ్బందులుఎదురైనా మార్కెట్ కమిటీ సభ్యులనుసంప్రదించాలనిసూచించారు. రైతులు తమధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకువచ్చేపుడుతేమశాతం 17శాతం తీసుకు రావాలని, సరైన మద్దతు ధర పొందాలని సూచించారు.

## భూ బాధిత రైతులకు న్యాయం చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**



**కొడంగల్,మే 19ప్రభాతవార్త:**కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 19 భూ బాధిత రైతులకు పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించిన్యాయం చేయాలని తెలంగాణా ఉద్యమకారుల ఐక్యవేదికజిల్లాఅధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు .అప్పాయిపల్లిలో అభివృద్ధిపేరుతో మెడికల్ కళాశాలకోసం సర్వే నెంబర్19భూములనుతీసుకొనిఇస్తామన్న నష్టపరిహారం పూర్తిగా ఇవ్వకుండా కొంతమందిధికారులు,రాజకీయ నాయకులు కుమ్మక్కై ఎటువంటి భూములు లేని రికార్డులో లేని అధికార పార్టీ కార్యకర్తలకు రూ.90లక్షలనుంచిరూ.1కోటివరకు దోపిడిదారులకు డబ్బులు ఇచ్చి నిజమైనరైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా దౌర్జన్యంగా పోలీసులను పెట్టి భూములు గుంపుకోవడం ప్రజా ప్రభుత్వమా..రైతు ప్రభుత్వమా అని ప్రశ్నించారు.దోపిడికిపాల్పడినదొంగలనువెంటనే గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే సర్వే నెంబర్ 19లో భూములు కోల్పోయిన రైతులకు పూర్తిగా నష్ట పరిహారం చెల్లిస్తు ఉద్యోగాలు,ఇందిరమ్మఇల్లు,రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసివారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతులందరితోకలిసిఇక్కడజరిగినదోపిడినిప్రజల్లో ఎండగడు తామని హెచ్చరించారు.

### ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి మొదటి విడత నిధులు మంజూరు

**కేశంపేటమే19ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మొదటి విడత నిధులు మంజూరు కావడంతో గ్రామాలలో ఎక్కడ చూసిన పండగ అవతారం నెలకొంది. రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలంకొమల్‌పల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు ఇందిరమ్మ ఇల్లనిర్మాణాన్ని చేపట్టారు కొమ్మలపల్లి గ్రామంలో 20 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షచొప్పున లబ్ధిదారిఅకౌంట్లోరాష్ట్రప్రభుత్వంజమచేసింది. పేద ప్రజల సొంతింటి కలఇందిరమ్మరాజ్యంలోనే సాధ్యమైందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు గ్రామానికి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు గ్రామ మాజీ డిప్యూటీ సర్పంచ్ రమేష్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# ఉచితంగా నీట్, ఐఐటి బ్రిడ్జి కోర్సు సదస్సు ప్రారంభం

**కళాశాలలో మూడు రోజుల పాటు కోర్సుపై అవగాహన సదస్సు**

**శామీర్‌పేట, మే 19, ప్రభాతవార్త:** పదవతరగతిలోఉత్తీర్ణులైన విద్యార్థుల కోసంఉచితంగా నిర్వహిస్తున్ననీట్, ఐఐటిబ్రిడ్జికోర్సు నువిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కేశవరం శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కళాశాల చైర్మన్‌కె.మధుసూదన్‌రెడ్డి సూచించారు.

సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరంలో శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న నీట్, ఐఐటి బ్రిడ్జికోర్సు పై అవగాహన సదస్సును ఆయన ప్రారంభించారు.

ఈ కోర్సుపై మూడురోజులపాటు జరిగే అవగాహన సదస్సును విద్యార్థులు వినియోగించు కోవాలనిసూచించారు. విద్యార్థులకు ఈకోర్సు తమ నైపుణ్యాలు పెంపొందించేందుకు దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ రవి పేర్కొన్నారు. కఠినమైన ప్రశ్నలకు సులువుగా జవాబులు ఎలా కనుగొనాలో తెలుసుకుంటున్నామని విద్యార్థులుపేర్కొన్నారు.

ఈకోర్సులో చేరటానికి విద్యార్థులు 7337285228, 7416145227 సెల్‌ఫోన్‌లకు కాల్‌చేయాలని వారు సూచించారు. కళాశాల వారు, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాలలో ఉచితంగా విద్యార్థులకు నీట్,ఐఐటి బ్రిడ్జి కోర్సు ప్రారంభమైన దృశ్యం

## ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**దౌల్తాబాద్,మే 19,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో సోమవారంరోజు శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోట్ల హన్మంతు ముదిరాజ్ ప్రారంభించారు.ఈసంధర్భంగావారు మాట్లాడుతూ...క్రీడలు శారీరకంగాను, మానసికంగాను ఎంతో దోహదపడతాయని అన్నారు.అనంతరం వారు క్రికెట్ జట్టుకు16జెర్సీలు,రన్నర్ ప్రైజ్‌మనీకిగాను 20,000(ఇరవై వేలు) రూపాయలు అందజేశారు.క్రికెట్‌టోర్నమెంట్‌నిర్వాహకులుమాట్లాడుతూ...క్రికెట్ టోర్నమెంటులో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతి 30,000 (ముప్పైవేలు)రూపాయలు,రెండవబహుమతి20,000(ఇరవైవేలు) రూపాయలు ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు.మాజీ ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, క్రికెట్ నిర్వాహకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

### వెంకన్నబాబును పరామర్శించిన బిజెపినేత విష్ణువర్ధన్ రెడ్డి



వెంకన్నబాబుతో మాట్లాడుతున్న విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే19 :** ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన డాక్టర్ మహర్షి తండ్రి డాక్టర్ వెంకన్న బాబు, మృతుడి భార్య రజితను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పరామర్శించారు. సోమవారం ఆయన గృహంలో వారిని కలుసుకొని ఓదార్చారు. సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కావని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌సింగ్, శ్యాంసుందర్ రెడ్డి, కుడుముల బాల్‌రాజ్, మహేందర్ రెడ్డి, రంగన్న గౌడ్, మిద్దె గణేష్, అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉపాధ్యాయులకు శిక్షణ

**ఏర్పాట్లను పరిశీలించిన ఎంఈఓ విజయరామారావు**




**దుద్యాల్,మే19,ప్రభాతవార్త:** జూన్12 నుండి(2025-26 విద్యా సంవత్సరం)పాఠశాలలు పునః ప్రారంభం కా నున్న సందర్భంగా మంగళవారం నుండి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంఏర్పాటుచేస్తున్నట్లుమండలవిద్యాధికారివిజయరామారావు తెలిపారు. అందుకు సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాట్ల ు ఆయన పరిశీలించారు.ప్రాథమిక స్థాయి ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్‌లకు టీచర్లకు సామర్థ్య నిర్మాణం మెరుగుపరిచేందుకు శిక్షణ ఇవ్వ ను న్నట్లు తెలిపారు.ఈశిక్షణ 5రోజులపాటు కొనసాగు తుందని ,మండలంలోనిప్రతిఎస్జిటి,ఎల్ఎఫ్ఎల్‌హెచ్‌ఎంలుతప్పకుండా హాజరు కావాలని సూచించారు.దాదాపు50మందికిపైగాఉపాధ్యాయులు హాజరవు తున్నట్లు తెలిపారు.శిక్షణ ఉపాధ్యాయులకు ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరు తీసు కోవడం జరుగుతుందని శిక్షణకు గైర్హాజరైన ఉపాధ్యాయులపె శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

### నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి.

**- వ్యవసాయ శాఖ ఇంఛార్జీ ఏడీఏ నిషాంత్‌కుమార్.**

**షాద్‌నగర్‌రూరల్, మే19, ప్రభాతవార్త :** వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఎంపిక చేసుకోవాలని షాద్‌నగర్ వ్యవసాయ శాఖ ఇంఛార్జీ ఏడీఏ నిషాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారంమీడియాతో మాట్లాడుతూ... వర్షాకాలం సమీపిస్తుండటంతో రైతులు పంటలు వేయడానికి సిద్ధమవుతున్నారని, ఈ తరుణంలో విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని తీసుకోవాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా లైసెన్స్ కలిగిన డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, అదేసమయంలో తప్పనిసరిగా రసీదులను తీసుకొని పంట కాలం అయిపోయే వరకు వాటిని భద్రంగా దాపెట్టుకోవాలన్నారు. మార్కెట్‌లో పొందిన కంపెనీలకు సంబంధించిన విత్తనాలే కొనుగోలు చేస్తేనే రైతులకు మేలు జరుగుతుందని, కొంత మంది గ్రామాల్లో తిరుగుతూ రసీద్‌లు ఇవ్వకుండా విత్తనాలను అమ్మడానికి వస్తారని ఇలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని, అదేవిధంగా వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. బీటీ3 పత్తి విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అమ్ముతున్న వారిని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఈరకం విత్తనాలను భారతప్రభుత్వంనుంచిఅనుమతిలేదని,తయారీ,విక్రయమే కాకుండా కొనుగోలు చేసినరైతుకూడా చట్టపరంగా బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



**ఆదిభట్ల మే 19 ప్రభాతవార్త:** నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఆదిభట్ల ఎగ్జిట్ 12 వద్ద హైదరాబాదులోని ఈసీఎల్ నాగారం దత్త కాలనీ వద్ద నివాసం ఉంటున్న ై. హిలాల్(33) కారులో అతివేగంగా వచ్చి పెద్ద ఇనుపరాడును ఢీ కొట్టాడు. ఆఇనుప రాడు కారు అద్దం ముందు నుండి బయటకు చొచ్చుకు రావడంతో వ్యక్తిఅక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్నఆదిభట్ల పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆలయ శిఖర సంప్రోక్షణ

**పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు సురేష్ గుప్త**



ఆలయ శిఖర సంప్రోక్షణ కార్యక్రమ దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే19:** షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే ఆలయ శిఖర సంప్రోక్షణకార్యక్రమంలోభాగంగా సోమవారంఆలయ శిఖర సంప్రోక్షణకార్యక్రమాన్ని నిర్వహించారు.షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడుమలిపెద్దిశ్రీనివాసులు గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గందె శంకర్, కోశాధికారి పోల శశిధర్, కల్వ మాణిక్యం, శివ, కరుణాకర్, వినోద్, ప్రవీణ్, ఆర్యవైశ్యసంఘం గౌరవ అధ్యక్షుడు యంసానిశ్రీనివాసులు,పలబట్లపాండురంగం,పెద్ది రాంమోహన, జిల్లాఆర్యవైశ్యయువజనసంఘంకోశాధికారి నీలరవీందర, మండల అధ్యక్షుడు ఎల్కుర్తినారాయణ,దందురాంమోహన్,గడ్డంనందకిశోర్, దందు శ్రీనివాస్, వలబట్లశివకుమార్, గడ్డంఆంజనేయులు, చెరుకువల్లినురేష్ గుంతసత్యనారాయణ,గజవాడయశ్వంత్‌రాజ్, దందునవీన, అశోక్ పాల్గొన్నారు.

## వెలిజర్లలో ఆధ్యాత్మిక ప్రభంజనం

**భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రారంభోత్సవం**

**షాద్‌నగర్,ప్రభాతవార్త, మే19 :** మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. నూతనంగా నిర్మించిన శివాలయం, రామాలయం ప్రారంభోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ట,నవగ్రహాలకు పూజ,నంది ప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు.

ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందెబాబయ్య, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు రవీందర్ యాదవ్, కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర శ్రావణ్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్, కటికెల తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి కావలి నర్సింహులు, జాయింట్ సెక్రెటరీ అనిమి గణేష్ గౌడ్, సభ్యులు మట్ట వెంకటేష్ యాదవ్, ఈరమోని రాజు, తుప్పరి కుమార్, మంగలి నరేష్, న్యాయవాదిమోములబసప్ప,గామనేతలు,మాజీఎంపీటీసీ వాడ్యాల నర్సింహ్మా రెడ్డి,వాడ్యాలలింగారెడ్డి,కరణంరాములు,స్వరాజ్‌బాబు, రత్నాకర్ రెడ్డి, మేకజయరాంరెడ్డి, రఘునందన్ రెడ్డి,కావలిజగన, జాంగారి జంగయ్య, జాంగారి రవి, దొడ్డి రాందాస్, వాడ్యాల సత్యం రెడ్డి, శివరాజ్ గౌడ్, పోలెపల్లి విష్ణుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాంగారి నర్సింహులు, తుప్పరి శేఖర్, ముకుంద గౌడ్, మహేష్ యాదవ్, సంగెం, నర్సింహ్మా గౌడ్, అఖిల్ గౌడ్, దొడ్డి రాందాస్, నవీన్ బాబు, దొడల శ్రీనివాస్ యాదవ్, మట్ట సురేష్, దొడ్డి శ్రీశైలం, సునీల్ రెడ్డి, ఎర్ర పెంటయ్య, దాస్య నాయక్, టాక్యా నాయక్, వట్టెల మహేష్ యాదవ్, మంగలి మహేష్, సురేష్, గ్రామస్థులు, యువజన సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# లక్ష్మాపూర్‌లో రైతు ముంగిట్లో-శాస్త్రవేత్తలు కార్యక్రమం

**సేంద్రీయ పద్ధతుల్లో పంటల సాగు, పలు అంశాలపై రైతులకు అవగాహన**

**శామీర్‌పేట, మే19, ప్రభాతవార్త :** లక్ష్మాపూర్ గ్రామంలోరైతు ముంగిట్లో-శాస్త్రవేత్తలు కార్యక్రమం జరిగింది. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో-శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. సేంద్రీయ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించటానికి పాటించాల్సిన వివిధ పద్ధతుల గురించి అవగాహన కల్పించటానికి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి (శాస్త్రవేత్త), విద్యార్థులు కె.భార్గవి దివ్యలు వివరించారు.

యూరియా వాడకం, పంట మార్పిడి చెట్ల పెంపకం, నీటి యాజమాన్యం పద్ధతులు, విత్తనాలు,మందుల రశీదులు, రసాయనిక మందుల వాడకం, పలు అంశాలపైవారుఅవగాహణ కల్పించారు.పంటల చీడపీడలు-నీటి యాజమాన్య, విత్తన ఎంపిక, నేల యాజమాన్యం, భూసార పరీక్షలు, వాటిపై చర్చించి రైతులకు పలు సూచనలు, సలహాలు వారు అందించారు. మూడుచింతలపల్లి మండలవ్యవసాయఅధికారి కె.ఆర్.రవికుమార్, లక్ష్మాపూర్ గ్రామ ఆదర్శ రైతులు, స్థానికులు, మహిళలు, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



రైతుముంగిట్లో శాస్త్రవేత్తలకార్యక్రమంలోపాల్గొన్న అధికారులు, రైతుల దృశ్యం

## లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాల అందజేత



**షాబాద్,మే19,ప్రభాతవార్త:**మండలంలోనిహైతాబాద్‌గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధి దారులకు ప్రొసీడింగ్స్ కాపీలను గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీవైస్‌చైర్మన్‌కావలిచంద్రశేఖర్‌సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామన్నారు.ఇందిరమ్మ కమిటీసభ్యులు మాజీ సర్పంచ్ ఎండి ఖజామియా పటేల్, అత్తిలిశ్రీనివాస్ రెడ్డి ,కర్రోళ్ల యాదయ్య, టేకుల అండాలు, చర్లకొమరమ్మ,కాంగ్రెస్‌పార్టీనాయకులుకావలిశ్రీరాములు, ఎండ బురాన్, ఆకులకృష్ణ, చర్లసత్తయ్య,నరసింహ,శ్రీనివాస్,కృష్ణ,రవి, ప్రవీణ్ రహమత్ ఖాన్,శంకర్,రాముగౌడ్‌లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష్మి నరసింహ స్వామి వార్షికోత్సవ వేడుకలు



**తలకొండపల్లి,మే19,ప్రభాతవార్త :**తలకొండపల్లి మండల కేంద్రానికి ఊతవేటు దూరములో కోట్లాది రూపాయలఖర్చు చేసి రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్‌చైర్మన్,తలకొండపల్లిమాజీ జెడ్పిటిసిఉప్పల వెంకటేష్ మంజుల.లక్ష్మినరసింహస్వామి దేవాలయాన్నిసర్వాంగ సుందరంగా నిర్మించారు.సోమవారంలక్ష్మినరసింహస్వామిదేవాలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు జరిగినాయి.

## రేణుకా,ఎల్లమ్మ తల్లి కల్యాణ మహోత్సవం



**తలకొండపల్లిమే19,ప్రభాతవార్త:**రంగారెడ్డిజిల్లా తలకొండపల్లి మండలంలో శావకు రంగమ్మ (జోగిని) నిర్మించిన వన దుర్గ భవాని, ఎల్లమ్మతల్లి, శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో రేణుకా,ఎల్లమ్మ తల్లి కల్యాణోత్సవం సోమవారంకన్నులపండువగానిర్వహించారు.ఈ అమ్మవార్ల కల్యాణోత్సవానికి పెద్ద ఎత్తున హైదరాబాదుపరిసరప్రాంతాల నుండి జోగినిలు,శివ సత్తులు,భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.అమ్మవార్ల కల్యాణోత్సవం పురస్కరించుకొని ఆలయాన్ని పచ్చని పందిరితో పాటు కలర్‌కలర్ లైట్లతో ఎర్పాటుచేశారు.అమ్మవార్లకల్యాణోత్సవం అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో మెలగాలనీ భక్తి భావంతోనే ప్రజలకు ముక్తి లభిస్తుందని శావకు రంగమ్మ (జోగిని) వారు పిలుపునిచ్చారు.తమ దృఢ సంకల్పం కృషితోనే భక్తులకు అనుగుణంగా చూడముచ్చటగాతలకొండపల్లిమండల పరిధిలో శ్రీవనదుర్గ భవాని, ఎల్లమ్మతల్లి, మల్లన్నస్వామిఆలయాన్నినిర్మించినట్లుశావకురంగమ్మ (జోగిని)తెలిపారు.అమ్మవార్లకల్యాణోత్సవ అంతకు ముందు అగ్నిహోమం, పూర్ణకుంభంఎర్పాటు చేశారు.దేవాలయాలను తిలకించడానికి వచ్చే భక్తులు శావకురంగమ్మ(జోగిని)నిఅభినందనలతో ముంచెత్తుత్తున్నారు.ఈ శ్రీవనదుర్గ భవాని,ఎల్లమ్మతల్లి,శ్రీమల్లికార్జునస్వామివారి దేవాలయాలను నిర్మించడం భక్తులకుఆనందాయాన్నికల్గించేలాకనిపిస్తుంది.. ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు ఆలయం వద్ద భక్తులకు నీళ్ళ సౌకర్యం ఎర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

## బొడ్రాయికి మొదటి బోనం సమర్పణ



**షాద్‌నగర్, ప్రభాతవార్త, మే19 :** మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పండగ వేడుకలలో భాగంగా తొలి బోనాన్ని గ్రామానికి చెందిన జాంగారి రామయ్య కుమారుడు మాదిగ నాయకుడు, దళితబిడ్డజాంగారిరవిబొడ్రాయికి సమర్పించి, మొక్కును చెల్లించుకున్నారు. ఒళ్లంతాపసుపుతో,మెడలో నిమ్మకాయల హారంతో గ్రామంలో ఊరే గింపుగా బోనాన్ని తీసుకెళ్లి బొడ్రాయికి సమర్పించారు. బొడ్రాయికి తొలి బోనాన్ని సమర్పించినందుకు సంతోషంగా ఉందని జాంగారి రవి మీడియాకు తెలిపారు. ఆటపాటలతో, తప్పెట తాళాలతో ఆధ్యాత్మికంగా కొనసాగు తున్నబొడ్రాయిపండగగ్రామంలోవిశిష్టతను సంతరించ కుంది .బొడ్రాయి పండగ సందర్భంగా గ్రామంలో శివాలయాన్ని పునర్నిర్మించడం ,ధ్వజ స్తంభప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ దొడ్డి శ్రీనివాస్, గ్రామస్థులు కటికల తిరుపతి యాదవ్, కావలి నర్సింహులు,మట్టవెంకటేష్‌గౌడ్,ఆర్.బాబునాయక్‌దొడ్డిశివకుమార్ యాదవ్,దొడలవెంకటేష్‌యాదవ్,ఇరుముని రాజు, తుప్పరికుమార్, మంగలి నరేష్,జగన్,జాంగారి జంగయ్య, దొడ్డిరాందాస్,కందూరి మహేందర్‌గౌడ్, చాకలికృష్ణ,మాజీమార్కెట్‌కమిటీ డైరెక్టర్ జంగారెడ్డి, నరసింహులు, చాకలినరసింహులు, కెవిఎం జంగయ్య, బాల నరసింహులు, జాంగారి శ్రీకాంత్, జాంగారి గోపాల్ పాల్గొన్నారు.

### మహోన్నత నేత పుచ్చలపల్లి సుందరయ్య



**దుద్యాల్, మే 19, ప్రభాతవార్త:** దుద్యాల మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ, పీడిత ప్రజల కోసం తన ఆస్తులు, భూముల ు దానం చేసి సమాజం కోసం పిల్లల్ని సైతం వద్ద ుకున్న ఆదర్శ నేత పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. చట్టబద్ధ పదవుల ు అ ుభవించినప్పటికీ ఆడంబరాలకు పోకుండా సైకిల్ పైనే పార్లమెంటుకు వెళ్లి ప్రజా సమస్యల ు చట్టసభల్లో లేవనెత్తిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. దేశ స్వతంత్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించడమే గాక వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పేద ప్రజలకుఅండగా నిలిచారన్నారు. నాయకులు రాములు, నరసయ్య, రాములు, శ్రీనివాస్, రాజు, దాదు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఎంపి ఈటల రాజేందర్



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, మే 19, ప్రభాతవార్త:** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో నిర్వహించిన శివంపేట పోచమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులంతా సుఖసంతోషాలతో ఉండే విధంగా చూడాలని అమ్మవారిని వేడుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకుడు విక్రంరెడ్డి, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాకల నిర్మాణం పూర్తైనా అందని బిల్లులు

**-ఆందోళన వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు**



నిర్మాణం పూర్తి అయిన పశువుల పాక

**పెద్దేముల్, మే 19, ప్రభాతవార్త:** పశువుల పాకల నిర్మాణం పూర్తి అయి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు బిల్లులు చెల్లించడంలేదని లబ్దిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా పెద్దేముల్ మండలం అడ్కిచెర్ల గ్రామానికి 2023 సంవత్సరములో ఏడు మంది లబ్దిదారులకు పశువుల పాకలు మంజూరు అయ్యాయి. గ్రామానికి చెందిన బాల్‌రాజ్, టి.వెంకట్, యండి మహబూబ్‌సాబ్, యండి. మన్సూర్‌ఆహ్మద్, అప్రోజ్, కుంచారం లక్ష్మమ్మ, మహబూబ్ అలీలు పశువుల పాకల నిర్మాణం చేపట్టారు. అందులో సగానికి పైగా పూర్తి అయిన పశువుల పాకల బిల్లులకు మొదటగా మెటీరియల్ బిల్లుల పేరిట ఒక్కొక్కరికి రూ.6వేలు, రెండవ విడతగా కూలీల పేరిట ఒక్కొక్కరికి రూ.4 నుంచి 5వేల వరకు చెల్లించారు. ఒక్కో పశువుల పాకకు మొత్తము రూ.76వేలు చెల్లించవలసి ఉండగా, ఇప్పటి వరకు ఒక్కొక్కరికి రూ.10వేలు మాత్రమే చెల్లించారు. బాల్‌రాజ్‌కు మాత్రము సగము వరకు చెల్లింపులు చేసారు. నిర్మాణం పూర్తై రెండుసంవత్సరాలు గడిచిన మిగతాబిల్లులు ఇంతవరకు చెల్లించలేదని లబ్దిదారులు ఆందోళన వ్యక్తంచేశారు. పశువుల పాకలు నిర్మించుకోవాలని పదే పదే ఉపన్యాసాలు ఇచ్చే అధికారులు, నాయకులు, బిల్లుల చెల్లింపులో ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నిస్తున్నారు. పశువుల పాకల నిర్మాణం కోసం ఇతరుల దగ్గర అప్పు తీసుకొని నిర్మించామని, ఇప్పుడు బిల్లులు చెల్లించడంలో జాప్యం చేస్తే తమ పరిస్థితి ఏమిటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లులు కోసం కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా తమను పట్టించుకునే నాథుడేలేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి పశువుల పాకల బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వైభవంగా బీరప్ప ఉత్సవాలు

**-పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి**



మాట్లాడుతూన్న ఎమ్మెల్యే కసిరెడ్డి

**మాడ్గుల, మే 19, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని ఆర్కపల్లిలో నిర్వహింస్తున్న బీరప్ప జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం కురుమలు బీరప్ప కమరవతి కళ్యాణం వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే బీరప్ప జాతర మహోత్సవాలను గుడి పునర్నిర్మాణంలో భాగంగా ఆలస్యం కావడంతో పండుగని మరింత ఘనంగా నిర్వహించారు. అనంతరం గుడి వద్ద హోమం నిర్వహించి అన్నదానం చేశారు. బీరప్పను ఇంటిదేవుడిగా కొలిచేవారు కుటుంబసమేతంగా బండారు మహోత్సవంలో పాల్గొనగా బంధువులు పసుపు(బండారు)ను చల్లి ఆశీర్వదించారు. మహోత్సవంతో ఆలయప్రాంగణమంతా పసుపుమయంగా మారింది. ఉత్సవంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఫుడ్‌కార్పొరేషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, జాతీయ బిసి కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బీరప్ప కమరవతి దేవతలకు ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా కుర్వకుల పెద్దలు ఎమ్మెల్యేతోపాటు ఇతర నాయకులను సన్మానించారు. కార్యక్రమంలో పిసిబి సభ్యులు ఠాకూర్ బాలాజి సింగ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్‌రెడ్డి, యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, నాయకులు కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏర్పులజంగయ్య, శ్రీనివాస్, తిర్పతిరెడ్డి, దండు శ్రీనివాస్‌గౌడ్, అకుతోట నరసింహగుప్త, కుర్వకుల పెద్దలు పాల్గొన్నారు.

## గవాయికి గౌరవం ఇవ్వని వారిపై చర్యలు తీసుకోవాలి

**సైఫాబాద్, మే 19, ప్రభాతవార్త:** భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన భూషణ్ రామ్‌కృష్ణ గవాయి ప్రప్రథమంగా తన స్వరాష్ట్రమైన మహారాష్ట్రకు ఆరాష్ట్రం, గోవాలోని బార్ అసోసియేషన్ సభ్యుల ఆహ్వానం మేరకు సమావేశానికి హాజరైతే అతనికి, అతని పదవికి గౌరవం ఇవ్వకపోవడంలో మహారాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ ఆరోపించారు. మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి చీఫ్ జస్టిస్‌కు ప్రొటోకాల్ ప్రకారం ఇవ్వవలిసిన మర్యాదలు ఇవ్వకపోవడంలో జరిగిన లోపాలు ఉద్దేశపూర్వకంగా జరిగాయా? లేక మరొక విధంగా జరిగాయో తెలుసుకోవడానికి విచారణ జరిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం, పాలన, న్యాయవ్యవస్థల మధ్య సమతూకంగా ఉండాలని, అన్నింటికి మార్గదర్శకం భారత రాజ్యాంగం అని స్పష్టం చేసిన గవాయికి జరగవలిసిన న్యాయం జరగకపోవడం విచారకరమన్నారు. గవాయికి గౌరవం ఇవ్వని అధికారులను వెంటనే సస్పెండ్ చేసి, విచారణజరిపి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర న్యాయశాఖను ఒక ప్రకటనలో కోరారు. ఇలాంటి దుర్మార్గపు చర్యలపై న్యాయ వ్యవస్థ, పౌర సమాజం స్పందించి కేంద్ర ప్రభుత్వ కళ్ళు తెరిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మృతుడి తల్లికి రూ. 5 లక్షల చెక్కు అందచేత

**పుల్‌కల్, మే 19, ప్రభాతవార్త:** 108 అంబెలెన్స్‌పై ఈఎంటీగా విధులు నిర్వహిస్తూ ఫిబ్రవరి 17న మృతిచెందిన పుల్‌కల్‌గ్రామానికి చెందిన బోయిన నవీన్, తల్లి బోయిన అనసూయకు సోమవారం 108 రాష్ట్ర హెడ్ బి.సుధాకర్, హెచ్‌ఆర్ కిరణ్‌కిషోర్ రూ.5లక్షల చెక్కును సోమవారం అందచేశారు. ఈఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ సంస్థ బాధిత కుటుంబానికి కంపెనీ నుంచి రూ.5 లక్షలు అందచేసింది.

# అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా చూడాలి

**-కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



సమావేశంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రంగారెడ్డి అర్బన్, మే 19, ప్రభాతవార్త:** జిల్లాలో అక్రమ విద్యుత్ కనెక్షన్ లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అగ్నిప్రమాదాల నివారణకు చేపట్టవలసిన చర్యలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివారం తెల్లవారుజామున హైదరాబాద్‌లోని చార్మినార్ సమీపంలో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికిచెందిన 17మంది మృతిచెందారు.ఐకానిక్ చార్మినార్ నుండి 100 మీటర్ల కంటే తక్కువ దూరంలో ఉన్న గుల్జార్ హౌస్ భవనంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని, దానిద్వారా 17మంది మరణించడం చాలా బాధాకరమైన విషయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ఇలాంటి సంఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా రంగారెడ్డి జిల్లాలో అక్రమ విద్యుత్ కనెక్షన్ ఉన్నట్లయితే వాటిద్వారా ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కలగకుండా ఉండేలా మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్‌శాఖ అధికారులు సమష్టిగాపనిచేస్తూ జిల్లాలో ఎక్కడా అక్రమవిద్యుత్ కనెక్షన్‌లేకుండా చూడాలని సూచించారు. అలాంటి కలెక్షన్లు ఏమైనా ఉన్నట్లు తెలిసినట్లయితే వాటిని తొలగించాలని, ప్రజలకు వాటిద్వారా జరిగే ప్రమాదాలు, ప్రాణనష్టం గురించి తెలియజేయాలని తెలిపారు. వారం రోజులపాటు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అక్రమ విద్యుత్ కనెక్షన్లు లేకుండా చూసి ఎక్కడైన అలాంటి అక్రమకనెక్షన్లు ఉన్నట్లయితే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, ఆసుపత్రుల్లో, కమర్షియల్ ఏరియాలలో ఫైర్ సేఫ్టీ పాటిస్తున్నారా లేదా కూడా పరిశీలించాలన్నారు. లూజ్‌కనెక్షన్ లేకుండా, వైరింగ్ బాగుందా లేదా చూడాలని మున్సిపల్ కమిషనర్లకు, విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటిసంఘటనలు పునరావృతం కాకుండా ప్రమాదాలు నివారించటానికి సంబంధిత అధికారులు అందరూ కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఫైర్ అధికారులు అప్రమత్తంగా ఉండటంతోపాటు ఫైర్‌సేఫ్టీ పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఫైర్, విద్యుత్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

# గూడు కోసం గొప్పలు చెప్పి..గోడు మిగిల్చారు..

**-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-పలు వార్డుల్లో ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపనలు**



డబుల్ బెడ్‌రూం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మే 19, ప్రభాతవార్త:** పేదప్రజల గూడుకోసం గొప్పలుచెప్పి ఏదీ మిగల్చకుండా గత పాలకులు అన్యాయం చేశారని, కానీ కాంగ్రెస్‌ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చినహామీలను నెరవేర్చేందుకు కంకణబద్ధమై ఉందని, అందులో భాగంగానే నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని 3,4,19,20,21 వార్డులలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, తదితర స్థానికనాయకులతో కలిసి ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయా వార్డుల్లో అనేక మంది లబ్దిదారుల ఇళ్లస్థలాల వద్దకు వెళ్లి భూమి పూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500 ఇళ్లను ప్రభుత్వం కేటాయిస్తుందని, ఆయాగ్రామాల్లో లబ్దిదారులను ఎంపికచేసి ఇందిరమ్మ గృహాల శంకుస్థాపనలకు శ్రీకారంచుట్టామన్నారు.

**డబుల్ బెడ్‌రూం ఇళ్ల అసంపూర్తి పనులకు రూ.7 కోట్లు..**

సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిటినీ ఓర్చుకుని ముందుకు సాగుతుంటే కొందరు అవాకులుచెవాకులు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకులు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కిటికీలు, తలుపులు లేవని, విద్యుత్ సౌకర్యం, మంచినీటి సౌకర్యం కూడా లేదని, అన్నీ అసంపూర్ణంగానే చేసి పోయారని, పేదలను కేవలం ఓటు బ్యాంకుగా మార్చుకున్నారే తప్ప వారికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చలేదని అన్నారు. డబుల్ బెడ్ రూం అసంపూర్తి పనుల విషయమై కలెక్టర్, తదితర అధికారులతో మాట్లాడడం జరిగిందని, ఈ పనుల కోసం రూ. 7 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, త్వరలోనే పనులు పూర్తి చేసి ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, పట్టణపార్టీ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్‌రెడ్డి, నేతలు శ్రీనివాస్, అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి,రఘునాయక్, జమ్మద్ ఖాన్,ఇబ్రహీం,మురళీమోహన్ (అప్పి), కొప్పునూరి ప్రవీణ్, రమేష్, రవికుమార్, యాదగిరి యాదవ్, శేఖర్,శ్రీనివాస్‌రెడ్డి, మాధవులు, తుపాకుల శేఖర్, శ్రీహరిగౌడ్, కృష్ణ, రాయికల్ శ్రీనివాస్, సీతారాం, నవీన్,మనీష్,అన్వర్,శివకుమార్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎంఈఓ



ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేస్తున్న అధికారి, తదితరులు

**కేశంపేట మే 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వేములనర్వ గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంఈఓ చంద్రశేఖర్ భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములనర్వ గ్రామానికి 42 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, సోమవారం గ్రామంలో ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు భూమిపూజ నిర్వహించామని ఆయన అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయించేందుకు కృషిచేసిన షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీప్రసన్న, మైత్రి యువ జన సంఘం అధ్యక్షుడు వన్నాడ మనోహర్‌గౌడ్, గ్రామ ఇందిరమ్మకమిటీ సభ్యులు శివమ్మ,తుమ్మల గోపాల్‌ముదిరాజ్, నర్సింలు, గ్రామస్థులు మల్లేష్, ఆనంద్, అవ్వ రాఘవేందర్, శీను, కారోబార్ ఆంజనేయులు, ప్రభాకర్, నర్సింలు, ఇందిరమ్మ ఇళ్లనిర్మాణలబ్దిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పండగలా తల్లిదండ్రుల పాదపూజ



పాదపూజలో పాల్గొన్న ముఖ్యమంత్రి మామ సూదిని పద్మారెడ్డి



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న చిన్నారులు

**మాడ్గుల, మే 19, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలోని ఇర్విన్, మాల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాదపూజ కార్యక్రమం వైభవంగా పండగలాసాగింది. పాదపూజకు తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో పండగ వాతావరణం సంతరించుకుంది. ముఖ్య అతిథిగా అభ్యుదయ ఫౌండేషన్ చైర్మెన్ సూదిని పద్మారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం పాదపూజ కార్యక్రమంను వందేమాతరం ఫౌండేషన్, శృతిలయ కల్చరల్ అకాడమీ, మై విలేజ్ మోడల్ విలేజ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం, తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం నిర్వహించారు. వేసవి శిక్షణ శిబిరం నేపథ్యంలో నిర్వాహకులు పాదపూజ ఏర్పాటు చేశారు. ఇర్విన్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పాదపూజకు విశేష స్పందన వచ్చింది. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనే చిన్నారుల తల్లిదండ్రులతోపాటు ఇతరులు పెద్దసంఖ్యలో పాదపూజ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఆచార్య రమేశ్ గురూజీ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి యద్మ మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాడ్గుల శంకర్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈమేరకు చిన్నారులు ప్రత్యేక పాత్రలో తల్లిదండ్రులకు పాదాలుకడిగి పూలుచల్లి సంప్రదాయంగా పూజలు చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రాశ్చాత్య పోకడలు పోతున్న ప్రస్తుత తరుణంలో మనదేశ సంస్కృతీసంప్రదాయ విలువలు చాటేందుకు తల్లిదండ్రుల పాదపూజ దోహదపడుతుందని కొనియాడారు. వందేమాతరం, శృతిలయ కల్చరల్ అకాడమీ నిర్వహిస్తున్న పాదపూజ కార్యక్రమం భారతీయ సంప్రదాయాలు కాపాడడమే కాకుండా, తల్లిదండ్రుల విలువను తెలుసుకునేందుకు పాదపూజ చక్కగా దోహద పడుతుందన్నారు. పాదపూజ కార్యక్రమం ప్రశంసనీయమని రమేశ్‌గురూజీ అన్నారు. వేసవి సెలవులను కాలయాపనకు ఉపయోగించుకోకుండా తమలోని ప్రతిభాపాటవాలకు పదును పెట్టడమే కాకుండా, బాహ్య ప్రపంచంలోకి తీసుకురావడానికి ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో శృతిలయ కల్చరల్ అకాడమీ చైర్మన్ దార్ల చిత్తరంజన్, వందేమాతరం ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బట్టు నర్సిరెడ్డి, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సభ్యులు నరేష్, మండల విద్యాధికారి సర్దార్ నాయక్, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమ్మడి బుచ్చయ్య, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, పాఠశాల జిహెచ్‌ఎం పర్వతాలు, జనరల్ సెక్రెటరీ విజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ సభ్యులు దళపతి, అభినవ్‌రెడ్డి, ఇర్విన్ మాజీ సర్పంచ్ జంగయ్య, మాడుగుల యువ నాయకులు విష్ణు, ఇన్చార్జిలు జంగయ్య, శృతి,శివలీల, మల్లేష్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే రూ. 60 లక్షల విరాళం

**రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త:** దేవాలయాల నిర్మాణానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నాటి నుంచి నేటి వరకు సహాయ సహకారాలు అందిస్తూనే వస్తున్నారు. ఇందులో భాగంగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మించిన మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి సహకరించాలని విశ్వ బ్రాహ్మణులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే రూ. 60 లక్షల విరాళంగా అందించారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జిఎంఆర్‌ను ఆలయ కమిటి బాధ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, శ్రీధర్ చారి, సొసైటీ చైర్మన్ బుచ్చిరెడ్డి ఇంద్రారెడ్డి, వెంకటేష్‌చారి, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

### భక్తి శ్రద్దలతో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహావిష్కరణ

**-హాజరైన మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ నేతలు**

**రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాన్ని భక్తి శ్రద్దలతో వేద బ్రాహ్మణులు మంత్రాలు వల్లిస్తుండగా ప్రతిష్టించారు. విగ్రహ ప్రతిష్ఠకార్యక్రమాలకు మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీ దాసోజీ శ్రవణ్, పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ కో-ఆర్డినేటర్ వెన్నవ రం ఆదర్శ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి తన దివ్య దృష్టితో భవిష్యత్తులో జరిగే సంఘటనలు, ఉదంతాలను ఉదహరించిన గొప్ప కాలజ్ఞాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌చారి తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలి

**-మెదక్ ఎంపి రఘునందన్‌రావు**

**రామచంద్రాపురం, మే 19, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవర్చుకోవాలని మెదక్ ఎంపి మాధవేని రఘునందనరావు సూచించారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు ఎంపి రఘునందన్‌రావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు చేరుకుని ఎంపి రఘునందన్‌రావును ఘనంగా సత్కరించారు. నిత్యం ప్రతివ్యక్తి కొంత సమయాన్ని ఆధ్యాత్మికకు కేటాయించాలని, దైవ కృపతో తమ పనులు సవ్యంగా సాగుతాయని గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అంద చేస్తామన్నారు. కార్యక్రమంలో తెల్లాపూర్ బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు రాంబాబుగౌడ్, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## జాతీయోద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలి

**ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు అతిమేల మానిక్**

**సంగారెడ్డి ముచ్చిపాలిటీ, మే 19, ప్రభాతవార్త :** జాతీయోద్యమ స్ఫూర్తి తో అందరికీ విద్య వైద్యం ఉద్యోగం కోసం ఉద్యమించాలని విద్యార్థుల హక్కుల సాధన కోసం సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్ అన్నారు.భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా విద్యా వైజ్ఞానిక క్లాసులు సోమవారం రెండోరోజు జాతీయోద్యమంలో విద్యార్థుల పాత అనే అంశంపై బోధిం చారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి రాజేష్ జిల్లా అధ్యక్షుడు ఇ మహేష్ జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్ జిల్లా కమిటీ సభ్యురాలు సాక్షి నాయకురాలు పూజ భాగ్యశ్రీ పవన్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ రిటైర్మెంట్ ఉద్యోగులకు హెల్త్ కార్డులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ మే 19 ప్రభాతవార్త :** పదవీ విరమణ పొందిన ఆర్టీసీ ఉద్యోగుల సౌకర్యార్థం హెల్త్‌కార్డుల గురించి హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డిలోనే దిగే విధంగా ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ సంఘం నాయకులు పల్లె కృష్ణమూర్తి అన్నారు. ఎవరు ఎప్పుడు ఎక్కడ ఫోటోలు దిగాలని విషయాన్ని సమాచారం ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆర్టీసీ ఎండి సజ్జనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి అవకాశం కల్పిం చారని తెలిపారు. సదుపాయం కల్పనకు సహకరించిన రీజనల్ మేనేజర్ కు, ఏంటి సజ్జనల్ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం నాయకులు మురళి, బి కే మూర్తి, మెకానిక్ మురళి, బాలరాజ్ ,సత్తయ్య, నాగేశ్వరావు, దుర్గ రాములు, మల్లేశం, జాన్ తదితరులు పాల్గొన్నారు.

### వడ్లు కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన

**శివ్వంపేట, మే 19 (ప్రభాతవార్త) :** కొనుగోలు కేంద్రాల వద్ద నెల రోజులు గడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలేదని నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై సోమవారం రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ నెల రోజులు గడచిన వడ్ల కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు ఎత్తుతున్న కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని రైతులు మండిపడ్డారు. తక్షణమే వడ్లు కొనుగోలు చేయాలని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే తప్పకుండా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అల్లాపురం వీరేష్, కుమ్మరి హను మంత్, కొత్త కుమ్మరి సత్యనారాయణ, బొట్టు కిషన్, కుమ్మరి రవి, ఈసు గారి మధు, తీగల శీను, బేగరీ రాములు పాల్గొన్నారు.

### రెండేళ్లలో ఆరు జాతీయ, అంతర్జాతీయ రికార్డులు సాధించిన బుడతడు

**అభినందించిన కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**పటాన్‌చెరు, మే 19,ప్రభాతవార్త:** అతి చిన్నవయసులో ఆరు జాతీయ అంతర్జాతీయస్థాయి రికార్డులు సాధించిన రుద్రాన్ష్‌ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అభినందించారు. జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీస్సులు అందించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరుకుచెందిన అపురూప, సత్యనారాయణరెడ్డి కొడుకు రుద్రాన్ష్‌రెడ్డి. అతి చిన్నవయసులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆరురికార్డులను సొంతంచేసుకున్నాడు. రుద్రాన్ష్ కుటుంబసభ్యులు సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరుని కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ రుద్రాన్ష్‌రెడ్డిని అభినందించారు. రుద్రాన్ష్‌రెడ్డి ఇప్పటివరకు 47 నిమిషాల్లో 3.23 కిలోమీటర్ల దూరం ఏకకాలంలో నడిచి ఇండియా బుక్‌ఆఫ్‌రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. గంటవ్యవధిలో 4.29 కిలోమీటర్లు ఏకకాలంలో నడిచి ఇండియా బుక్‌ఆఫ్‌రికార్డ్స్ సొంతం చేసుకున్నాడు. ఏప్రిల్ 9వ తేదీన 4.29 కిలోమీటర్ల దూరాన్ని ఏకకాలంలో నడిచినందుకుగాను ఏషియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రాండ్ మాస్టర్ టైటిల్‌ని సొంతం చేసుకున్నాడు. అదే సమయం అదేదూరానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్‌ఆఫ్‌రికార్డ్స్ కూడా రుద్రాన్ష్‌ను వరించింది.

## రేషన్ బియ్యం అక్రమరవాణా చేస్తే కఠిన చర్యలు

**చౌడాపూర్, మే 19, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉమ్మడి మండల ఎస్సై రమేష్ కుమార్ తెలిపారు. సోమవారం చౌడాపూర్ గ్రామంలో నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా చించెట్టి చెంద్రశేఖర్ తండ్రి శంకర్ నివాసంలో అక్రమంగా నిల్వచేసిన సుమారు 5క్వింటాళ్లపైన రేషన్ బియ్యం సీజ్‌చేసి, కేసు నమోదుచేసి, బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులకు అప్పగించినట్టు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**షాబాద్, మే 19, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెల్స్పన్ కంపెనీ సమీపంలో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని లింగారెడ్డిగూడ గ్రామానికి చెందిన మంగలి బాలరాజ్(45) షాబాద్ నుండి హైతాబాద్ వైపు బైకుపై వస్తుండగా మార్గమధ్యంలో హైతాబాద్ నుండి వెల్స్పన్ కంపెనీ వైపు బైక్‌పై వస్తున్న కార్మికుడు ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈసంఘటనలో బాలరాజు కాలువిరిగి తలకు తీవ్రగాయాలయ్యాయి. స్వల్పగాయాలతో వెల్స్పన్ ఉద్యోగి బయట పడ్డాడు. వెంటనే 108లో బాలరాజును శంషాబాద్‌లోని ఓప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహి స్తున్నారు. అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.